# భక్తిమాల



JUNE 2010


NADA MANTAPAM
1


2


3


4

# భక్తిమాల

## తెలుగు ఆధ్యాత్మిక మాసపత్రిక

పుష్పగుచ్ఛం 33 | జూన్ 2010 | పుష్పం 6



సంస్థాపకులు
శ్రీదత్తపీఠాధిపతి
శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ

ముక్తికన్యా వివాహేచ్ఛా
యద్యస్తి తవమానసే।
ఆత్మాలంకరణార్థాయ
భక్తిమాలాం గలే ధర॥

తాత్పర్యం
ముక్తికన్య నిన్ను వరించాలంటే
భక్తిమాలతో నిన్ను అలంకరించుకో.

సంపాదకులు
శ్రీకుప్పావెంకట కృష్ణమూర్తి



స్పందాస్పందౌ యత్ర సామ్య ప్రవృత్తౌ
హేయాదేయతోపలబ్ధిర్న యత్ర।
తత్సత్‌స్పందో జాయతే యత్ప్రకాశాత్
తం నిత్యాప్తం శ్రీగురుం దత్తమీడే॥
(శ్రీదత్త ధ్యానమాలిక)

కదలిక, నిశ్చలత్వము, అనేవి రెండూ అక్కడ సమంగా నెలకొని వుంటాయి. అక్కడ పనికిరావటం, పనికి రాక పోవటం అనేవి రెండూ వుండవు. కానీ, (జీవులందరికీ) ఆ సత్‌స్పందము (మంచి ప్రేరణ; పరమాత్మను గురించిన ఆలోచన) అక్కడి నుంచే వస్తుంది. ఆ స్థానం కొత్తది కాదు. అది నిత్య ప్రాప్తమూ, నిత్యహితకరమూ గూడా. అదే శ్రీగురుదత్త స్వరూపం. ఆ స్వామిని స్తుతిస్తున్నాను.

# భక్తిమాల


## శ్రీభక్తిమాల ట్రస్టు (ర),
## శ్రీగణపతి సచ్చిదానంద ఆశ్రమము

దత్తనగర్, మైసూరు - 570 025,

ఫోను : 0821-2486486 ఫ్యాక్స్ : 0821-2487487.

అంతర్జాల : http://dattapeetham.com.Email:mail@dattapeetham.com

**Bhaktimala Email :**

**subscription_bhaktimala@dattapeetham.com:** For Informaiton regarding Subcription, effecting change of your mailing address etc.


## ఈ సంచికలో..........


| | |
|---|---|
| శ్రీదత్తధ్యానమాలిక | 01 |
| అమృతబిందువు | 03 |
| సూక్తిమంజరి | 05 |
| పిల్లలూ! మీరు మీకు తెలుసా? | 10 |
| శంకర చరితము | 16 |
| శ్రీస్వామీజీ చరిత్ర | 20 |
| దత్తపీఠీయం - 33 | 22 |
| శ్రీస్వామీజీ వారి భారతసూక్తులు | 25 |
| శ్రీస్వామీజీవారి కామరూప క్షేత్రదర్శనం | 28 |
| శ్రీ రామ్‌దేవ్‌బాబా గారి ప్రవచనం | 34 |
| పురాతన భారతీయ విజ్ఞానశాస్త్ర శాఖలు | 40 |
| ప్రకటన | 42 |
| అనుభవాలు | 44 |
| ఎస్‌జిఎస్ దత్తసేవ | 46 |


## ఫోటోల వివరాలు

ముఖచిత్రం: చిదంబర సింహాసనాధిరూఢులై భక్తజనావళికి తమ 68వ జన్మదిన శుభాశీస్సులనందజేస్తున్న శ్రీస్వామీజీ

వెనుక అట్టపై: శ్రీగణపతి సచ్చిదానంద వేదపాఠశాల రజతోత్సవ సంచికను శ్రీస్వామీజీ, బాలస్వామివార్ల సన్నిధిన విడుదల చేసిన కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. ఎస్. యడ్యూరప్ప. ప్రక్కన ఉన్నవారు రాష్ట్రమంత్రులు శ్రీ కట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీ విశ్వేశ్వర భట్ మరియు ఎమ్.ఎల్.ఎ శ్రీ రామదాసు గార్లు.

1. నాదమంటప ద్వాదశ వార్షికోత్సవ సందర్భమున ప్రప్రథమముగా నాద మంటపమున ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు విద్వాన్. తిరువారూర్ శ్రీ భక్తవత్సలం గారి నేతృత్వమున 108 మంది మృదంగ విద్వాంసులచే నిర్వహించబడిన 'లయమధుర' దృశ్యము. (మిగతావి 46 పేజీలో)


**సభ్యత్వం వివరములు :-**

2సం॥లకు రూ॥150/-, 5సం॥లకు రూ॥ 350/-
దాతలు రూ॥ 2000/ -, పోషకులు రూ॥ 5000/-
రాజ పోషకులు రూ॥10,000/-,
విదేశీయులకు 1సం॥కు - 25 U.S. Dollors,
జీవిత సభ్యత్వం - 350 U.S. Dollors

**ప్రకటన వివరములు :-**

స్వామీజీవారి ఫోటోతో పూర్తిపేజీ రూ॥ 5000/
స్వామీజీవారి ఫోటో లేకుండా పూర్తిపేజీ రూ॥ 4500/-
సగం పేజీ రూ॥ 2500/-
పావు పేజీ రూ॥ 1300/-
పెండ్లి మరియు ఇతర ఆశీస్సులకు రూ॥ 600



## కోతి

మనసు కోతి కల్లు తాగి
చెట్టు ఎక్కి కూర్చున్నది
దయ్యమేమొ పట్టినది
తేలు కుట్టి పెట్టినది
ఎటుల పోవు నేమగునా!
కోతి నెవరు పట్టగలరు?
సచ్చిదానందుడొకడు తప్ప!

(స్వామీజీ వారి చిటికె సాహిత్యం నుండి)

-- రాజీ --

మనస్సును కోతితో పోల్చుట వేదాన్తులకు సహజం. క్షణకాలం కూడ మనస్సు నిశ్చలంగ ఉండదు. దేనినో ఒకదాని గురించి ఆలోచిస్తు ఉంటుంది. ఎట్టి ఆలోచనలు లేని మనస్సు ఉండదు. కోతి కూడ అంతే! అది క్షణకాలం కూడ నిశ్చలంగ ఉండదు. ఏదో ఒక పని చేస్తూనే ఉంటుంది.

శంకర భగవత్పాదుల వారు తమ శివానందలహరిలో మనస్సును కోతిగ చిత్రించి, శంకరునికి సమర్పిస్తానన్నారు. భిక్షాటన చేయడానికి ప్రక్కన కోతిపిల్ల ఉంటే బాగుంటుందని చమత్కరించారు. మనస్సు అనే కోతిని భక్తి అనే త్రాళ్ళతో కట్టి సమర్పిస్తానన్నారు.

మన గురుదేవులు మరొక కోణంలో మనస్సు అనే కోతిని చూపిస్తున్నారు. సుఖదుఃఖాలకు, కోపతాపాలకు, ఈర్ష్యాఅసూయలకు, లోభమోహాలకు అన్నిటికీ మనస్సే కారణం. ఇది కూడ ఒక ఇంద్రియమే! కంటికి కనిపించదు. కాని అన్ని ఇంద్రియాలను తన స్వాధీనంలో ఉంచుకొంటుంది.

అటువంటి మనస్సు అనే కోతికి దయ్యం పట్టింది. దయ్యం పట్టుట అనగ మనస్సు అధీనంలో లేకపోవుట. అట్టి వానికి జరిగిపోయిన విషయాలు గుర్తుండవు. జరుగుచున్న కాలాన్ని గుర్తించే శక్తి ఉండదు. దయ్యం పట్టిన వారు శూన్యంలోకి చూస్తు నిస్తేజస్కయంగ ఉండిపోతారు. మాట్లాడే విషయాలకు పొంతన ఉండదు.

ఆలోచనాశక్తి ఉండదు. బాహ్య స్మృతిని కోల్పోయి, బాహ్యప్రపంచంలో జీవిస్తూ ఉంటారు. మనస్సు అనే కోతి ఇట్టిదశను అనుభవిస్తోంది. అదే కోతి కల్లు త్రాగింది. కల్లు మొదలైన మద్యాలు మనస్సును తిరోముఖం చేస్తాయి. అనగ ఏమి చేస్తున్నాడో తెలియని స్థితిలో ఉంటాడు. ఆ కోతిని తేలు కూడ కుట్టింది. ఇప్పుడు దాని పరిస్థితిని ఆలోచించండి!

స్వామీజీ మనకు కథను చెప్పుట లేదు! జీవితాన్ని చెప్తున్నారు. ప్రతిజీవిని ప్రారబ్ధం, సంచితం, ఆగామి అనే కర్మలు పట్టి పీడిస్తాయి. పూర్వజన్మలో మనం చేసిన పుణ్యపాపకర్మల ఫలం మనలను ఆశ్రయించి సుఖదుఃఖాలను కలుగచేస్తుంది. రోగాల రూపంలో, బాధలరూపంలో మనలను బాధిస్తుంది. దానినే దయ్యం పట్టుట అంటారు. అట్టి దానిని పోగొట్టు శక్తి సద్గురువులకు మాత్రమే ఉంటుంది.

రెండవది కల్లు త్రాగుట. అనగ ప్రస్తుత జీవనంలో మనం చేసే చెడ్డ పనులు. మద్యం త్రాగితే మత్తు వస్తుంది. త్రాగకపోతే ఆరోగ్యంగ వుంటాడు. మనం చెడు పనులు చేస్తే వాటి ఫలం అనుభవిస్తాం. చెడు పనులు చేయకపోతే సుఖశాంతులతో ఉంటాం. కోతి కల్లు త్రాగింది అంటే ప్రకృత జన్మలో మానవుడు చెడ్డ పనులు చేస్తున్నాడన్న మాట.

మూడవది తేలు కుట్టుట. ఇది రాబోవు జన్మకు సంబంధించిన విషయం. దీనిని ఆగామి అంటారు. మనం చేసిన మంచి చెడుల యొక్క ఫలితాలనే మనం అనుభవిస్తాం. తేలుకాటు పాపఫలాలకు సంకేతం.

ప్రారబ్ధ, సంచిత, ఆగామి రూపమైన కష్టముల నుండి మనస్సును ఒక్క సచ్చిదానందుడు మాత్రమే రక్షించగలడు. భగవంతుడు సద్గురువు రూపంలో మనలను కాపాడుతాడు. అందువలన సద్గురువును ఆశ్రయించండి. ఆది భౌతిక, ఆధ్యాత్మిక, ఆది దైవతిక కర్మల నుండి విముక్తులు కండి. జయగురుదత్త.


పరమపూజ్య సద్గురుదేవులు శ్రీశ్రీశ్రీగణపతిసచ్చిదానందస్వామీజీ వారికి
68 వ జన్మదిన శుభాకాంక్షలు మరియు సాష్టాంగ వందనములు.
ఈ సందర్భంగా శ్రీస్వామీజీవారి ఆశీస్సులు అర్థిస్తూ...
D.శ్రీనివాసరావు మరియు కుటుంబసభ్యులు - కొత్తగూడెం




# మూడు కదలికలు

**సంవిత్స్పందో మనస్స్పంద**
**ఇంద్రియ స్పంద ఏవ చ ।**
**ఏతాని పురుషార్థస్య**
**రూపాణ్యేభ్యః ఫలోదయః ॥** – యోగవాశిష్ఠము

(తా॥ జ్ఞానస్పందము, చిత్తస్పందము, ఇంద్రియస్పందము అనేవి పురుష ప్రయత్నంయొక్క రూపాంతరాలు. ఏ ఫలితం వచ్చినా, వీటివల్లే వస్తుంది.)

ఈ సూక్తి పురుషప్రయత్నం ఫలించే తీరుతెన్నులను విశ్లేషించి చూపిస్తోంది. పురుష ప్రయత్నమంటే – మనిషి చేసే కృషి.

కృషి అంటే– పని.

పని అంటే – ఏమిటి?

లక్షల రకాల పనుల పట్టీ చెప్పగలం గానీ, పనంటే ఏమిటని నిగ్గదీస్తే సమాధానం కష్టం. కానీ, పనంటే యేమిటో తేలకుండా పురుష ప్రయత్నం కావాలా, అక్కర లేదా అనే దాన్ని తేల్చలేం. కనుక పనంటే ఏమిటో కొంచెం ఆలోచిద్దాం.

ఎక్కడైనా సరే, ఎప్పుడైనా సరే, ఒకడు ఒక పని చేశాడంటే – దాని వెనకాల కొంత ప్రయత్నం వుంటుంది.

ప్రయత్నమంటే ఏమిటి?

వాడి జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, ఇటూ అటూ కదులుతున్నాయన్న మాట! అవి లేకుండా ప్రయత్నమనే మాటకు అర్థమే అసంభవం. ఇంద్రియాలు

కదలటమన్నా – ఇంద్రియస్పందమన్నా ఒక్కటే! (స్పందమంటే కదలిక.) కనుక, ఒక పని జరిగిందంటే – దాని వేనకాల ఇంద్రియస్పందం వుందన్న మాట! ఇది ఒకటో మెట్టు.

లోపల ఏ కోరికా లేకపోతే, బయట ఏ ఇంద్రియమూ కదలదు. దీనికి సుషుప్తి దశే మంచి నిదర్శనం. కనుక ఇంద్రియాలు కదిలాయంటే, లోపల ఏదో ఒక కోరిక వుందన్నమాటే! కోరిక అంటే – మనస్సులో కలిగే కదలికే గదా! అందుకే దాన్ని ఈ సూక్తిలో చిత్తస్పందము అంటున్నారు.

ఒకడికి ఒక కోరిక కలిగిందీ అంటే, వాడికి ఫలానా వస్తువువల్ల, లేదా పనివల్ల, సుఖం కలుగుతుందనే జ్ఞానం వుందన్న మాట ఖాయం. అలాంటి జ్ఞానం లేకపోతే, వాడికి దానిమీద కోరికే పుట్టదు. ప్రపంచంలో రకరకాల జ్ఞానాలున్నాయి. కాని వాడిలో, ఈ క్షణాన, ఈ జ్ఞానం (ఈ వస్తువువల్ల నాకు సుఖం కలుగుతుందనే జ్ఞానం) ముందుకు తోసుకు వచ్చింది. అంటే, వాడికి ఉన్న జ్ఞానాల్లో ఒక కదలిక ఏర్పడిందన్నమాట! అందుకే దీన్ని జ్ఞానస్పందము అంటోంది ఈ సూక్తి. (సూక్తిలో జ్ఞానస్పందము అనటానికి సంవిత్‌స్పందము అనే పదాన్ని వాడారు. చిత్తస్పందం అనే బదులు మనస్స్పందము అన్నారు.)

మనం ఇప్పుడు చేసిన విశ్లేషణలో చిట్టచివరికి కార్య రూపంగా వ్యక్తమయ్యేది పని. దాని దగ్గరనుంచీ వెనక్కు ప్రయాణం చేశాం. అలా చేయగా, పనికి వెనకాల ప్రయత్నం కనిపించింది. దాని వెనకాల జ్ఞానం కనిపించింది. దాని వెనకాల కోరిక కనిపించింది. ఇది మన విశ్లేషణలోని వరస.

నిజానికి అవి వుండే వరస ఇది కాదు. మొదట జ్ఞానం, దాని తరువాత కోరిక, దాని తరువాత ప్రయత్నం, దాని దరువాత పని– ఇదీ అసలైన వరస. వాటిని శాస్త్ర పరిభాషలో "జ్ఞానేచ్ఛా కృతి క్రియలు" అంటారు.

ఈ సూక్తి ఈ మెట్లకు కొత్త పేరు పెట్టింది. జ్ఞానాన్ని సంవిత్‌స్పందము అన్నది; ఇచ్ఛను చిత్తస్పందము అన్నది; ప్రయత్నాన్ని ఇంద్రియస్పందము అన్నది. ప్రతి చోటా స్పందము, స్పందము, స్పందము అని చేర్చింది. దీన్ని బట్టి క్రియ వెనకాల ఎన్ని మెట్లున్నా అన్నిట్లోనూ అనుగతంగా వున్నది స్పందమేనని

తెలుతోంది. ఇన్ని స్పందాలకు పర్యవసానంగా వికసించిన క్రియ గూడా స్పందమే కాక తప్పదు.

పని అంటే ఏమిటి– అనే ప్రశ్నతో ఈ చర్చ మొదలు పెట్టాం. పని అంటే స్పందమే (కదలికే)– అని తెలుతోంది. లోకంలో వందల, వేల, రకాల పనులున్నాయి. అవి వేరే వేరే తీరులుగా వున్నట్లు కనిపిస్తూ వుంటాదు. తీరా లోతుగా చూస్తే, ఏ పనిలోనైనా సరే వున్నది కదలికే. కనుక పురుష ప్రయత్నమనేది స్పందాత్మకం.

పురుష ప్రయత్నం వుంటేనే ఏదైనా ఫలితం వస్తుంది– మంచైనా, చెడైనా! కొందరు వైరాగ్యమనే పేరుతో సోమరితనంగా పడివుంటారు. అది మోక్షానికి మార్గమని వారు వాదిస్తారు. దీన్ని ఈ సూక్తిలో వశిష్ఠ మహర్షి నిరాకరిస్తున్నాదు.

**ప్రశ్న:** ఇదెలా కుదురుతుంది? "న కించిత్ కర్మకోటిభిః" కోట్ల రకాల కర్మలు చేసినా సరే మోక్షం అందదు. మోక్షం కర్మ ఫలాత్మకం కాదు– అని పెద్దలు చెపుతున్నారు కదా! కనుక మీరు చెప్పే స్పందాత్మకమైన పురుష ప్రయత్నం లౌకిక ఫలసాధనలకు పని చేస్తుందేమో గాని, మోక్షార్థులకు మాత్రం ఇది పనికిరాదు. ఏ పనీ పెట్టుకోకుండా నిశ్చలంగా పడివుండటమే దానికి మంచి మార్గమేమో!

**సమాధానం:** ఒక దొంగ పారిపోతున్నాదు. వెనకాలనుంచీ కొందరు వ్యక్తులు "దొంగ దొంగ" అని అరుస్తూ వెంట పడ్డారు. ఎదురుగా వస్తున్న ఒక బలిష్ఠుదు దొంగను గట్టిగా వాటేసుకొని కదలకుండా నిలబడ్డాదు. దొంగ గింజుకుంటున్నాదు. బలిష్ఠుదు కదలటం లేదు. బండరాయల్లే నిలబడి వున్నాదు. ఇక్కడ బలిష్ఠుడిలో చలనం వుందా లేదా? పైకి ఏ చలనమూ లేదు. కానీ, లోపల కదలకూడదనే నిశ్చయ రూపమైన చలనం వుంది.

మరో ఉదాహరణ తీసుకుందాం. ఒకదు పరుగెత్తుతూ పరుగెత్తుతూ ఉన్నట్టుండి నిలబడి పోయాదు. ఈ నిలబడిపోవటం ఒక పని అవునా? కాదా? మన నిర్వచనం ప్రకారం పని అంటే చలనం వుండాలి. పరుగు ఆగిపోవటంలో ఏమి చలనం వుంది? పైకి చలనం కనిపించటం లేదు గానీ, ఇక్కడ గూడా

మనో నిశ్చయాత్మకమైన చలనం వుండనే వుంది. కనుక ఈ ఆగిపోవటం గూడా పనే.

ఇక మీరు చెప్పే మోక్షర్థుల సంగతి ఆలోచిద్దాం. వాళ్ళకు మోక్షం కావాలనే కోరిక వుంది. వాళ్ళు బయటకు నిష్క్రియులుగా, సోమరులుగా, వున్నారు. అంటే, వాళ్ళ ఇంద్రియస్పందం మాత్రమే ఆగింది. చిత్తస్పందం మాత్రం ఆగలేదు. అది మోక్ష కాంక్ష అనే రూపంలో అక్కడే వుంది. దాని వెనకాల "నిష్క్రియంగా పడివుంటే మోక్షం వస్తుంది" – అనే జ్ఞానస్పందం గూడా వుంది. ఇది అసత్యజ్ఞానమైతే అవవచ్చు గాక. ఆ స్పందం మాత్రం వుంది. కనుక వాళ్ళు పూర్తిగా నిష్క్రియులు కారు.

"యదేజతి – యన్నైజతి" అన్నది ఉపనిషత్తు. అంటే పరబ్రహ్మ కదిలేదీ, కదలనిదీ గూడా! దీన్ని వెనక్కి తిప్పితే – కదలటానికీ, కదలకుండా వుండటానికీ గూడా అతీతమైనది పరబ్రహ్మ. దాన్ని అందుకోవటమే మోక్షం. మీరు చెప్పే సోమరులలో స్పందద్వయం వుంది గనుక వారికి మోక్షం అందటం అసాధ్యం. ఎవరైతే శాస్త్రోక్తమైన స్పంద ప్రక్రియ ద్వారా స్పందాన్నీ, అస్పందాన్నీ గూడా, (కదలికను, నిలకడనూ గూడా) దాటిపోతారో, వారు మాత్రమే మోక్షాన్ని అందుకో గలుగుతారు.

స్పంద–అస్పందాతీతస్థితిని అందుకోవాలనేది ఒక కోరిక. కోరిక అనేది గూడా ఒక స్పందమే గనుక, ఇది కోరిక లేకుండా వుండాలనే వింత కోరికకు రూపాంతరం. ఈ పొడుపు కథకు (పజిల్‌కు) పరిష్కారం శాస్త్రోక్తమైన స్పందమే. ఈ విషయాన్ని దత్త పురాణం మరో రకంగా ప్రతిపాదించింది–

**కామస్సర్వాత్మనా త్యాజ్యః**
**స చేత్ త్యక్తుం న శక్యతే ।**
**మోక్ష కామః ప్రకర్తవ్యః**
**స హి కామస్య భేషజమ్ ॥**– అని.

అలర్క చరిత్ర ఘట్టంలోది ఈ శ్లోకం. కోరికను పూర్తిగా వదిలేసేయాలి. అలా దాన్ని పూర్తిగా వదలటం కుదరకపోతే, మోక్షం మీద మాత్రమే కోరిక

పెట్టుకోవాలి. కోరిక అనే రోగానికి అదే మందు – అని పై శ్లోకానికి భావం. దీన్నే ఈ సూక్తి పరిభాషలో చెపితే – చిత్త స్పందం పోవాలంటే, చిత్తానికి మోక్షకాంక్షా రూపమైన స్పందం కలిగేలా చెయ్యి – అనే అర్థం వస్తుంది.

కనుక తేలిందేమిటంటే, లౌకిక ఫలితాలకు మాత్రమే కాదు, పార లౌకికమైన మోక్షప్రాప్తికి గూడా, కృషి వుండి తీరవలసిందే, సాధన లేనివారికి మోక్షసిద్ధి సాధ్యం కాదు, అని తేలింది. దీనికోసమే యీ సూక్తి పురుషప్రయత్నం ఫలించే తీరుతెన్నులను మనకు విశ్లేషించి చూపించింది. సద్గురు దత్తప్రభువుల కృపాబలంవల్ల మీకీ సూక్తి సారం గుండెలకు పట్టి, మీ పురుషప్రయత్నం మిమ్ములను మోక్ష సిద్ధులుగా తీర్చి దిద్దు గాక. జయగురుదత్త.


***Sai Vaccine & Speciality Drugs***

***Kaleswara Rao Road, Suryaraopeta Vijayawada - 520 002***

నూతనంగా ప్రారంభించిన శుభసందర్భంలో

శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులనర్థిస్తూ,

వేమూరి రఘూస్వీ, చిరువూమిళ్ళ రవిబాబు-విజయవాడ.


శ్రీమతి & శ్రీ ఎడమ అంజయ్య గార్ల జ్యేష్ఠపుత్రిక

చి||ల||సౌ||స్వప్న, M.Sc

శ్రీ పలిశెట్టి సీతారాములు గారి ఏకైకపుత్రుడు

చి||దీపక్, M.B.A ల

వివాహం 16.05.2010 ఆదివారం సిద్ధిపేట లో జరిగింది.

ఈ నూతన దంపతులపై శ్రీగురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

శ్రీమతి & శ్రీ M.రామ్ మోహన్ గార్ల ఏకైకపుత్రుడు

చి|| ప్రదీప్

శ్రీమతి & శ్రీ పెండ్యాల శ్యామ్ రావు గార్ల జ్యేష్ఠపుత్రిక

చి||ల||సౌ|| శిరీష ల

వివాహం 01.04.2010 గురువారం హైదరాబాదు లో జరిగింది.

ఈ నూతన దంపతులపై శ్రీగురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

శ్రీమతి & శ్రీ సారెపాక గోపాలకృష్ణ గార్లకు పుత్రిక

చి|| సాచ్వి

06.05.2010 గురువారం సింగపూర్ లో జన్మించినది.

ఈ చిరంజీవి పై శ్రీ గురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

పిల్లలూ, వీరు

# కంసుడు

మీకు తెలుసా?



పిల్లలూ! మీరంతా బాగా చదివి, గొప్ప గొప్ప విజయాలను సాధించాలని ఆరాట పడుతున్నారు. ఆ రకమైన కార్య దీక్ష చాలా అవసరం. కానీ, దానితో పాటు సదాలోచన, సత్ప్రవర్తన, అనేవి గూడా నిజమైన విజయానికి చాలా ముఖ్యాలు.

విజయానికీ, నిజమైన విజయానికీ గల తేడా ఏమిటో కొంచెం ఆలోచించండి. ఎక్కడికక్కడ పై మెట్టు ఎక్కుతున్నట్టు కనిపిస్తూ వుంటే, అది మామూలు విజయం. కానీ కొన్ని విజయాలు అంతిమ పరాజయానికి దారితీస్తూ వుంటాయి. అవి అలా దారి తీస్తున్నాయని పక్క వాళ్ళల్లో చాలా మందికి అర్థమౌతుంది గానీ, అసలు అయ్యగారి తలకు ఎక్కనే ఎక్కదు. ఇలాంటివారు ఎంత ఎత్తుకు ఎదుగుతారో, అంత లోయలోకి పడిపోయి, తుత్తునియలై పోతారు. ఆ పతనాన్ని ఆపటం ప్రపంచంలో ఎవరి తరమూ కాదు. దీనికి మంచి ఉదాహరణ కంసుడు.

కంసుడంటే శ్రీకృష్ణుడి మేనమామ. సుక్షత్రియ వంశంలో పుట్టినవాడు. వేదాది విద్యలు అభ్యసించినవాడు. ఐనా సరే, అత్యాశకు, అసత్సాంగత్యానికీ బానిసై అధఃపాతాళానికి పడి

పోయాడు. ఆ కంసుడేమిటో, అతని అంతస్సారంలో వున్న పురుగులేమిటో, సంగ్రహంగా తెలుసుకుందాం –

రామాయణంలో మారీచుడిది ఒక విచిత్ర ప్రకృతి. ఇతను రావణాసురుడి పక్షంలోవాడు. కానీ రావణాసురిడికంటే చాలా ముందుగా విశ్వామిత్ర యాగంలో రామదర్శనం చేసి, చావు తప్పి కన్ను లొట్టబోయి, బతికి బట్ట కట్టినవాడు. ఆ దెబ్బతో రామ తత్త్వాన్ని ఎంతో కొంత రుచి చూసినవాడు. ఐనా, రావణాసురుడికి భయపడి, మాయలేడి వేషం వేసుకొని, శ్రీరాముడి చేతిలోనే చావు దెబ్బ తిన్నవాడు.

ఇతని కొడుకు కాలనేమి. ఇతనికి తండ్రివల్ల శ్రీరామ మహిమ రవ్వంత తెలిసింది గాని ఒంట బట్టలేదు. రావణ పక్షంలో చేరి సంజీవినీలతను తీసుకురావటానికి వెళుతున్న హనుమంతుడికి అడ్డంపడి, ఆయన చేతులో "హరీ" అన్నాడు. ఈ "హరీ" వానరహరి. (హరి అంటే కోతి అని గూడా అర్థం.) అందువల్ల అతనికి మోక్షం రాక, మళ్ళీ మరో శరీరం కోసం వెంపరలాడాడు.

అలా అనువైన శరీరం కోసం ఆరాటపడుతున్న ఆ రాక్షస జీవికి ద్రమిళుడనే రాక్షసుడు తారసపడ్డాడు. కాలనేమి జీవుడు ద్రమిళుడు తినే తిండి గింజల్లోకి దూరి, తద్వారా అతని కడుపులోకి చేరాడు. తనలోకి కొత్త జీవి చేరినట్లు ద్రమిళుడికి తెలియదు. కానీ, వాడు చేరిన దగ్గరనుంచీ ద్రమిళుడికి కొత్త కొత్త ఆలోచనలు మొదలైనై.

అతను ఆ దశలో వుండగానే ఉగ్రసేనుడనే మధురానగర రాజుగారి భార్య యమునా నదీతీరాన కనిపించింది.

ద్రవిళుడికి ఆవిడ్ని చూడగానే ఓ కొత్త ఆలోచన వచ్చింది- తను ఉగ్రసేనుడి వేషం వేసుకోవాలని!

తన దగ్గర కామరూపవిద్య ( ఏ రూపం కావాలంటే ఆ రూపం ధరించే విద్య) వుంది. కానీ దాన్ని ఇంత వరకూ యుద్ధావసరాలకోసం వాడాడే గానీ, ఇలాంటి సందర్భాలలో వాడాలనే ఆలోచన ఇప్పటి వరకూ రాలేదు. ఈ కొత్త ఆలోచన అతనికే కొత్తగా వుంది. కానీ, కడుపులో వుండే కొత్త జీవి ప్రభావంవల్ల అతను ఆ ప్రలోభానికి లొంగిపోయి, ఉగ్రసేనుడి రూపం ధరించి, అతని భార్య దగ్గరకు వెళ్ళాడు.

పాపం! ఆ రాజపత్నికి ఇదేమీ తెలీదు. కొన్నాళ్ళకు ఆమెకు కంసుడు పుట్టాడు. పుట్టింది వేదధర్మ తత్పరులైన సుక్షత్రియుల ఇంట్లోనే అయినా, కంసుడికి అన్నీ రాక్షస బుద్ధులే పుట్టాయి. కొంచెం వయస్సు వచ్చే సరికి వెయ్యి యేనుగుల బలం వచ్చేసింది. దీనితో పాటు కొన్ని క్షుద్ర విద్యలు గూడా అబ్బాయి. రాక్షసాంశలతో జన్మించిన ఇతర రాజపుత్రులు అతని చుట్టూ చేరారు. వీరందరి సహాయంతో మహాభారత సామ్రాజ్యానికి ఏకచ్ఛత్రాధిపతిని కావాలనేది అతని తపన. దాని కోసం ఎన్ని పక్కదారులు తొక్కినా తప్పు లేదని లోలోపలి రహస్య నిశ్చయం!

కంసుడు నిజంగా తన కొడుకే అని ఉగ్రసేనుడు

నమ్ముతున్నాడు. అందువల్ల వాడి దుందుడుకు చేష్టలకు నొచ్చుకొని, బుద్ధి చెప్పాలని ప్రయత్నం చేస్తున్నాడు. కంసుడికి మాత్రం "ఈ ముసలాడికి ఎన్నాళ్ళికీ చావు రాదేమా?" అని చిరాకుగా వుంది.

చూసి, చూసి, ఓ శుభోదయాన కంసుడు తన తండ్రి ఉగ్రసేనుణ్ణి చెరసాలలోకి నెట్టేసి, తానే రాజసింహాసనం ఎక్కేశాడు.

మధురానగర చక్రవర్తి ఐన దగ్గరనుంచీ ఇతని పరపతి పెరిగిపోయింది. ఇతని సాహస కృత్యాలకు సంతోషపడిపోయి, జరాసంధ చక్రవర్తి తన కుమార్తెల్లో అస్తి -ప్రాస్తి అనే వాళ్ళిద్దర్నీ ఇతనికిచ్చి పెళ్ళి చేశాడు.

కంసుడు క్రూరుడనీ, కురువంశ చక్రవర్తులకు ఎదురు తిరిగే ఆలోచనలో వున్నాడనీ, అందుకోసమే క్షుద్రవిద్యలు అభ్యసిస్తున్నాడనీ, ప్రజలలో వార్తలు పెరిగాయి.

కంసుడికి తను మంచివాడ్నని ప్రజలకు చూపించుకోవలసిన రాజకీయ అవసరం పెరిగింది. దాంతో తన బంధువులందర్నీ ప్రేమగా చూస్తూ, వారిలో తన వర్గాన్ని పెంచుకోవటం మొదలుపెట్టాడు.

ఆ ప్రయత్నంలో భాగంగానే, తన పినతండ్రిగారి కూతురు దేవకీదేవి వివాహాన్ని తనే దగ్గరుండి అంగరంగ వైభవంగా జరిపించాడు. వరుడు వసుదేవుడని యాదవ రాజ్యంలో ఓ చిన్న సామంతుడు. వ్రజ గ్రామవాసి. కంసుడు వధూవరులిద్దర్నీ రథంలో కూర్చోబెట్టి, సరదాగా తనే రథం తోలుతూ, వ్రజగ్రామానికి

బయలుదేరాడు. దారిలో వున్నట్లుండి అశరీరవాణి (ఆకాశం లోంచి అప్రయత్నంగా వినిపించే దైవ వాక్కు) వినిపించింది – "ఓ కంసా! ఈ నీ సోదరికి 8వ గర్భంగా పుట్టే పిల్లవాడు నిన్ను సంహరిస్తాడు, జాగర్త"– అని!

కంసుడు క్రోధంతో నిలువెల్లా వొణికి పోయాడు. వధూవరులిద్దర్నీ అక్కడికక్కడే నరికేద్దామనుకున్నాడు. కానీ, పెళ్ళికొడుకు వసుదేవుడు మంచి మాటకారి. పైగా సమయ స్ఫూర్తి గలవాడు. అతను వెంటనే కంసుడి కాళ్ళు పట్టుకొని, "బావగారూ! మా ఎనిమిదవ కొడుకువల్ల గదా మీకు ప్రాణాపాయం. వాడు పుట్టీ పుట్టడంతోటే తెచ్చి మీకు సమర్పిస్తాం. అసలు ప్రతి పిల్లవాడ్నీ మీకే సమర్పిస్తాం. ఇలా పసుపు బట్టలతో ఉన్న సోదరిని సంహరిస్తే, తోటి రాజ వంశాలలో తమకు అమర్యాదగదా!" – అని పరి పరి విధాల బ్రతిమిలాడసాగాడు.

కంసుడు కొంచెం ఆలోచించాడు. "వసుదేవుడు చెప్పింది నిజమే. లేని పోని అప్రతిష్ఠ మనకెందుకు?" అనుకున్నాడు. వెంటనే దేవకీ వసుదేవులను ఓ రాజభవనంలో పెట్టించి, గృహ నిర్బంధంలో వుంచేశాడు.

దేవకీ వసుదేవులకు క్రమంగా సంతానం కలగసాగింది. పుట్టీ పుట్టంగానే వసుదేవుడు మొదటి పుత్రుడ్ని తెచ్చి కంస చక్రవర్తికి కానుక పెట్టాడు. చక్రవర్తికి ఈ విషయం నమ్మశక్యం కాకుండా వుంది. వసుదేవుడేదో మాయ మాటలు చెప్పి తనపిల్లవాడ్ని

బ్రతికించుకునే ప్రయత్నం చేస్తాడని అతను ఊహిస్తున్నాడు. ఇంత ధర్మ బద్ధంగా నడవగల మనుష్యులుంటారని అతను ఊహించ లేదు. అందువల్ల అతను తాత్కాలికంగా సంతోషించి– "నీ ఎనిమిదో కొడుకు గదా నాకు శత్రువు. ఈ లోపల పుట్టినవాళ్ళను నువ్వే వుంచేసుకో" అన్నాడు.

శ్రీమతి అన్నపూర్ణాదేవి & శ్రీ R.లక్ష్మీపాండురంగచక్రధరరావు గార్లు
తమ నూతన గృహప్రవేశం 09.04.2010 శుక్రవారం రాత్రి
మరంగూడెం లో జరుపుకున్నారు.
వీరిపై శ్రీ గురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

పరమపూజ్య శ్రీశ్రీశ్రీగణపతిసచ్చిదానందస్వామీజీవారి ఆశీస్సులు అర్థిస్తూ,
అభిషేక్ మరియు శిరీష్‌కుమార్‌వర్మ
శ్రీకీర్తి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
B-617,Phase-I,Vanastalipuram,Hyderabad

శ్రీమతి సత్యవతి & శ్రీ D.రామమోహన్ గార్ల మనుమరాలు
చి|| జయలక్ష్మి పుట్టినరోజు
25.02.2010 గురువారం హైదరాబాదు లో జరుపుకున్నారు.
ఈ చిరంజీవి పై శ్రీ గురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

శ్రీమతి తమిరె ఉదయేశ్వరి గారి కనిష్ఠపుత్రుడు
చి|| తమ్మినాయుడు, C.I.S.F
శ్రీమతి & శ్రీ చంద్రభూషన్ గార్ల ప్రథమపుత్రిక
చి||ల||సౌ|| మోనిషా ల
వివాహం 29.05.2010 స్థిరవారం రాత్రి పెద్దతామరాపల్లిలో జరిగింది.
ఈ నూతన దంపతులపై శ్రీగురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

శ్రీమతి శ్రీగౌరి & శ్రీ లక్కవరం శ్రీకర్ గార్ల ప్రథమపుత్రిక
చి|| రితీష మొదటి పుట్టినరోజు
08.05.2010 స్థిరవారం నాడు జరుపుకున్నారు.
ఈ చిరంజీవి పై శ్రీ గురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!



# శంకరచరితం

# శంకర సందర్శనం

-- రాణీ --

## శంకరుని వాగ్దానం

జలగండం నుండి తన కుమారుడు తిరిగి ప్రాణాలతో బయటపడ్డాడని ఆర్యాంబాదేవి ఆనంద తన్మయురాలై కొడుకును ముద్దాడుతోంది. బాలశంకరుడు తన సన్యాసదీక్షకు తల్లి నుండి అనుమతి లభించిందని నిర్వికల్పంగ ఉన్నాడు. పిల్లవాని యొక్క దశను ఆర్యాంబాదేవి గుర్తించు స్థితిలో లేదు.

తల్లి యొక్క అంగీకార సూచన చెవిన పడిన వెంటనే శంకరుడు "సన్యస్తం మయా" అని సన్యాసదీక్షను స్వీకరించాడు. వెంటనే శంకరుని భవబంధాలన్నీ మనస్సు నుండి మాయమైపోయాయి. ఇప్పటివరకు అనుభవించిన ద్విజజన్మ పూర్తయింది. ఈ క్షణం నుండి మరొక జన్మ ప్రారంభమైంది. ఇప్పుడు శంకరుడు సర్వస్వతంత్రుడై స్వేచ్ఛావిహంగం వలె ఉన్నాడు. కుటుంబము, బంధువులు, మిత్రులు, ఐశ్వర్యాదులు ఎన్ని ఉన్న సంపూర్ణ జీవితం కాదని గ్రహించాడు. బాలశంకరుని ముఖంలో కనిపిస్తున్న వెలుగును, కళ్ళలోని చైతన్యాన్ని ఆర్యాంబ గ్రహించింది. నదీస్నానం చేస్తున్నప్పుడు జరిగినదంత ఆర్యాంబకు గుర్తుకు వచ్చింది. తన యొక్క అనుమతితో బాలశంకరుడు సన్యాసిగ మారిపోయాడని గ్రహించింది. ఉన్న ఒక్క కొడుకు తనకు దూరమైపోతున్నాడని ఆలోచన వచ్చినప్పటి నుండి ఆమె యొక్క కంటి నుండి గంగాప్రవాహం వలె నీటిధారలు వస్తూనే ఉన్నాయి.

**"ధన్యా మాతా పితా ధన్యో ధన్యో గోత్ర సముద్భవః**
**ధన్యా చ వసుధాదేవీ యత్రస్యాత్ గురుభక్తతా"**

"నాయనా! సనాస్యం తీసికొన్నావు. ఇక నీకు నా అనే వాళ్ళు ఎవ్వరూ

లేరు. లోకమంతా నీ కుటుంబమే! మరి నాకు అలా కాదు కదా! నాకు నీవు తప్ప మరెవ్వరూ లేరు. సన్యాసదీక్షకై నీకు అనుమతినిచ్చి నిన్ను వదలుకొన్నాను' అని రోదించింది.

వెంటనే శంకరులు 'అమ్మా! అందరు నీ వారే. సన్యాసదీక్షను స్వీకరించినా నీ మాటను నేను కాదనను. మన వంశీయులందరు నిన్ను జగన్మాత వలె పూజిస్తారు. నా యొక్క ఆస్తిపాస్తులు, ధనం మొదలైనవి అన్నీ మన బంధువులకు అప్పగించివేస్తున్నాను. నీకు కావలసిన వస్త్రములను, భోజనాదికములను వారే చూసుకొంటారు. నేను సన్యాస ఆశ్రమం స్వీకరించితిని కావున ఇచట ఉండుట తగదు. నన్ను ఆశీర్వదించి పంపు మాతా!' అని ప్రార్థించారు.

"వస్త్రాశనే తవ యథేష్ట మమీ ప్రదేయుః
గృహ్ణాన్తి యే ధనమిదం మమ పైతృకం యత్"

కుమారుని యొక్క స్థితప్రజ్ఞతను గమనించిన ఆర్యాంబాదేవి కుమారుని మనసారా దీవించింది. భగవదనుగ్రహంతో తమ వంశాంకురంగ జన్మించిన బాలశంకరుడు సామాన్య బాలుడు కాదని, లోకకల్యాణం కొరకై ఉద్భవించిన పరమేశ్వర స్వరూపమని గుర్తించింది. అయినా ఆమె యొక్క మాతృహృదయం కుమారుని విడచిపెట్టలేక చివరి మాటగ కుమారుని దగ్గరకు తీసికొని నెమ్మదిగ ఈ విధంగ పలికింది–

"నాయనా! పరమపావనమైన వంశానికి కోడలుగ వచ్చి పూజ్యుడైన శివగురువుకు అర్థాంగిగ సేవలు చేసి, శంకరుని తల్లిగ జీవించిన తనకు చివరి రోజులు దుర్భరంగ ఉంటాయి. శరీరాన్ని వృద్ధాప్యం కబళించివేస్తోంది. జగద్గురువు వంటి కుమారుడు జీవించియుండగ నా యొక్క అంత్యక్రియలు జ్ఞాతుల చేతిలో జరుగవలసిందేనా?" అని నిలదీసింది. నీ యొక్క తండ్రి గారి పైతృక కర్మలన్ని దగ్గరుండి పండితుల చేత విధివిధానంగ జరిపించాను. మరి నా యొక్క అంత్యక్రియలు ఎవరు చేస్తారు నాయనా?" అని ప్రశ్నించింది.

ఆమె మాటలలోని ఆవేదన శంకరునికి అర్థమైంది. ఆమె మాటలలోని సత్యం బాలుని మనస్సును ద్రవింపచేసింది. వెంటనే తన యొక్క మాతృమూర్తికి శంకరులు తన మనస్సులోని ధర్మ రహస్యాలను విపులంగ తెలియచేసారు.

'సన్యాసినని దుఃఖపడకు. ఏ ప్రదేశంలో ఉన్నా, ఏ స్థితిలో ఉన్నా నీ యొక్క అవసాన కాలమందు ఒక్కసారి స్మరిస్తే వాయువేగ మనోవేగాలతో నీ ముందుకు వచ్చి వాలుతాను. అంత్యకాలమందలి సమస్తమైన దైహిక కర్మలను స్వయంగ వచ్చి ఆచరిస్తాను" అని తల్లికి ధైర్యాన్ని చెప్పారు. భవిష్యత్తును భయంకరంగ ఊహించుకొని బాధపడవలదని బోధచేసారు.

"ఏష్యామి తత్ర సమయం సకలం విహాయ
విశ్వాస మాష్ను హి మృతావపి సంస్కరిష్యే"

"వృద్ధాప్యంలో దగ్గర ఉండి అన్ని సేవలు చేసికొంటూ రక్షకునిగ ఉండవలసిన కుమారుడు, తల్లిని దీనురాలిని చేసి వెళ్ళిపోతున్నాడని బాధపడుతున్నావా అమ్మా? నేను నీ దగ్గర ఉండి ఏమి చేయగలుగుతానో దూరముగ ఉండి కూడ నీకు కావలసిన పనులు అన్ని చేయగలుగుతాను అమ్మా!" అని ఆర్యాంబను అనునయించాడు.

బాలశంకరుడు సన్యాసదీక్షను స్వీకరించాడను విషయం కాలడి గ్రామమంత వ్యాపించింది. గ్రామంలోని ప్రజలందరు ఒక్క పరుగున ఆర్యాంబ ఇంటి వద్దకు చేరారు. 'అందరిని కన్నబిడ్డల వలె ఆదరించు ఆర్యాంబకు ఎంత కష్టమొచ్చింది!' అని కొందరు బాధపడ్డారు.

'జగద్గురువు అని లోకులంతా పూజిస్తారుట. కాని తల్లిని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాడు కదా! ఏమి చదువులో!' అని ఒక తల్లి నిట్టూర్చింది. 'ఎప్పుడో ఒకప్పుడు ఈ బాలుడు ఇంత పని చేస్తాడని అనుమానిస్తూనే ఉన్నాం' అని మరి కొందమంది ఆడవాళ్ళు గుసగుసలాడుకొంటున్నారు. 'ఆర్యాంబ ధన్యురాలు' అని మరికొందరు కీర్తిస్తున్నారు. 'ఇంతవరకు ఆర్యాంబయే మాకందరికి తల్లి, జగజ్జనని, జగన్మాత' అని గ్రామస్థులందరు ముక్తకంఠంతో ఆమెను పలువిధములుగ అభినందించారు.

'అమ్మా! నీ కుమారుడు, మాతృమూర్తులందరికి కొడుకులాంటివాడమ్మా!' అని కీర్తించారు.' శంకరుడు లోకశంకరుడమ్మా!' అన్నారు. వారందరి మాటలు శంకరునికి మనోధర్మాన్నిచ్చాయి. ఆనందభాష్పాలు కనుల నుండి రాలాయి.

'మా అమ్మను మీ అందరి చేతిలో ఉంచి, ధైర్యంతో విశాల ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాను' అని బాలశంకరుడు వారందరినీ చివరిసారిగ అభినందించారు.

అచటనున్న వారందరు కన్నీటి ధారలతో బాలశంకరుని దీవించి ముందుకు నడిపించారు. (సశేషం)

అభయ హాస్పిటల్, కామారెడ్డి నందు
**Inspired Living Foundation,**
**Dr.Aruna,M.S,M.Ch** వారి ఆధ్వర్యంలో
**Free Cancer Screening Camp**
**17 & 18.04.2010** తేదీలలో నిర్వహింపబడినది.
**475** మంది రోగులకు అవసరమైన ఉచిత పరీక్షలు,
**Pap Smears, Biopsies, Scanning tests** జరిగినవి.
తరువాత అందరికీ అన్నదానము జరిగినది.
ఈ సందర్భంగా శ్రీస్వామీజీ వారి ఆశీస్సులు అర్థిస్తూ :
**Dr.K.Anjal Reddy - Chairman, Abhaya Hospital**
**Dr. M.V.Ramana- M.D**
**Dr.D.Radha Vijaya Lakshmi, M.D,Gy.OB**
**and all other Doctors.**

శ్రీమతి & శ్రీ చుండూరి రాధాకృష్ణమూర్తి గార్ల ఏకైకపుత్రిక
చి||ల||సౌ|| లక్ష్మీప్రసన్న
శ్రీమతి & శ్రీ మారం మల్లయ్య గార్ల జ్యేష్ఠపుత్రుడు
చి|| సతీష్ కుమార్ ల
వివాహం 20.05.2010 గురువారం రాత్రి అద్దంకి లో జరిగింది.
ఈ నూతన దంపతులపై శ్రీగురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

శ్రీమతి హిమబిందు & శ్రీ D.R.K.P.హంస గార్లు
తమ నూతన గృహప్రవేశం
19.05.2010 బుధవారం హైదరాబాదు లో జరుపుకున్నారు.
వీరిపై శ్రీ గురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!




20వ అధ్యాయం .. మత సమన్వయం

(గత సంచిక తరువాయి)

## విభూతిపాదము

ఆ సరికి కొంచెం ముదిరిన ఎండకు అక్కడక్కడ మంచుపొరలు కరగగా బయటపడుతున్న నల్లరాతి చరియలను, ఎర్రరాతి కోపులను, చిరునీటి చాళ్ళనూ చూసుకుంటూ, కేదారేశ్వర ప్రభువును స్మరించుకుంటూ, సాయంత్రం నాలుగయ్యే సరికల్లా రాంపూర్ చేరారు స్వామీజీ.

అక్కడిదాకా చేరుతారా, మధ్యలోనే వీళ్ళను మోసుకెళ్ళాలా అని అనుమానించిన వ్యక్తులంతా బస దగ్గరకు చేరేసరికి తేటబడిపోయారు. బసలో ఎవరి గదులలోకి వాళ్ళు వెళ్ళాక స్వామీజీ స్వయంగా వచ్చి పరామర్శించి వెళ్ళారు. ఇంతా చేసి ఇప్పటిదాకా బాగానే ఉన్న స్వామీజీకి ఉన్నట్టుండి ఆయాసం మొదలైంది. కొద్దిసేపటిలో సద్దుకుంటుందిలే అనుకుంటే అది క్రమంగా ముదరటం మొదలు పెట్టింది. మరికొంత సేపయ్యేసరికి జ్వరం గూడా బయట పడ్డది. తీరా థర్మామీటరు పెట్టి చూస్తే 104 వుంది. ఇది తెలిసిన ఒకరిద్దరు భక్తులకు కంగారుగా వుంది. స్వామీజీ వెంటే ఉన్న తిమ్మప్పయ్యగారు స్వామీజీ పక్కన కూర్చుని రాత్రి నిద్రమాని, జ్వరహర మంత్రజపం చెయ్యసాగారు. కృష్ణకుమార్‌గారు ఆదుర్దాగా ఇటూ అటూ తిరగసాగాడు.

### త్రిమూర్తి

ఇలా తెల్లవారుజాము దాకా సాగింది. బ్రాహ్మీ ముహూర్తం ప్రవేశించింది. బసలో గదిలోంచి బయటకు వచ్చిన కృష్ణకుమార్‌గారి దృష్టిని, ఎదురుగా దూరాన

కనిపిస్తున్న ఒక వింతకాంతి తటాలున ఆకర్షించింది. వెన్నెల పొరలలో దూరపు వెండికొండలు వింత సొగసుల వెలారుస్తున్నాయి. ఆ సౌందర్యాలను రాత్రి నుంచీ ఆస్వాదిస్తూనే వున్నాడు కాని, స్వామీజీ ఆరోగ్యం గురించిన ఆదుర్దా వల్ల మనస్సుకు ఉల్లాసం కలగటం లేదు. ఇప్పుడది కాదు. ఆ కొండలో ఒక చదును చరియ మీద ఏదో ఒక ప్రత్యేక కాంతి కనిపిస్తోంది.ఎందుకంత ఆకర్షణయిందో తనకే తెలీదు కానీ, కృష్ణకుమార్ గారు చటుక్కున నిలబడిపోయి యేకాగ్రంగా చూడసాగాడు. క్రమంగా ఆ రూపం మరింత స్పష్టపడసాగింది. అది దివ్యకాంతు లొలుకుతున్న ఒక వృద్ధమహర్షి రూపం. బొడ్డుదాకా వేళ్ళాడుతున్న తెల్లని గడ్డాలు, చిరుముడి వేసుకొన్న పీచుజుట్టు, వేళ్ళాడుతున్న కనుబొమలు, ఎముకలు వెళ్ళుకొస్తున్న పుడకరూపు, వీటన్నింటినీ ఆవరించిన దివ్యకాంతి, అదీ ఆయన రూపం. (సశేషం)

**శ్రీ దత్తవిజయానంద తీర్థ స్వామీజీ వారి 7వ చాతుర్మాస్య దీక్షా కార్యక్రమములు మచిలీపట్నములోని దత్తాశ్రమమున జూలై 25 వ తేదీ నుండి అగస్టు 23 వరకు జరుగును. వివరములకు దత్తాశ్రమము, మచిలీపట్నము, ఫోన్- 08670- 222421, 222541ను సంప్రదించ గలరు.**

అప్పాజీవారు రక్షామంత్ర హోమ పూర్ణాహుతి నిర్వహించిన తర్వాత 30.5.10న హనుమాన్ కలశస్థాపన చేసారు. ఈ సందర్భంలో రాబోయే సంవత్సరం **ఓం నమో హనుమతే నమః**- అనే హనుమాన్ రక్షామంత్రాన్ని జపించవలసిందిగా ఆదేశించారు. ఈ మంత్రాన్ని 108 సార్లు జపించిన తర్వాత ఒక్కసారి ఏ భాషలోని హనుమాన్ చాలీసానైనా పారాయణ చెయ్యవలసిందిగా ఆజ్ఞాపించారు. అప్పుడు ఒక్క ఆవర్తి అయ్యినట్లు పరిగణించబడుతుంది. జపసంఖ్యను గణేశ్ అవధాని గారికి రాతపూర్వకంగా కానీ, ఫోన్ (973150517) లో గానీ తెలుపగలరు.

# దత్తపదీయం - 39

-- రాణీ --

**దత్తపదీయం- 38 సమాధానాలు**

721) ఎ, 722) డి, 723) సి, 724) ఎ, 725) ఎ, 726) బి, 727) బి, 728) ఎ, 729) సి, 730) బి, 731) ఎ, 732) బి, 743) బి, 734) ఎ, 735) సి, 736) బి, 737) ఎ, 738) ఎ, 739) బి, 640) బి.

పాఠకులందరు పాల్గొని సమాధానాలు కవరు మీద గాని, కార్డు మీద గాని వ్రాసి, "దత్తపదీయం" C/o భక్తిమాల, దత్తపీఠం, శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమ, మైసూరు" అని వ్రాసి పంపించాలి. సమాధానాలు వ్రాసి పంపించినవారికి స్వామీజీ ఆశీస్సులను అందిస్తున్నారు. భక్తిమాల మీ చేతికొచ్చిన 15 రోజులలో మీ సమాధానాలు మాకు చేరాలి- సంపాదకులు

741) శివధనస్సు ఏవిధముగానున్నది

ఎ) గంధమాల్యాదులచే అలంకరింపబడి బి) మలినముగ

742) ధనస్సును తీసికొని రమ్మనమని జనకుడు ఎవరిని ఆజ్ఞాపించెను

ఎ) సేవకులకు బి) సామంతులగు మంత్రులకు

743) ఆ ధనస్సును దేని మీద ఉంచిరి

ఎ) నేలమీద బి) వస్త్రముల మీద సి) పెట్టె మీద

744) దానికి ఎన్ని చక్రములు గలవు

ఎ) ఆరు బి) ఎనిమిది సి) పది డి) పన్నెండు

745) ఆ ధనస్సును ఎంతమంది తీసికొని వచ్చిరి

ఎ) పదివందలు బి) ఇరువది వందలు సి) ఏబది వందలు

746) ధనస్సు ఉంచిన పెట్టె ఏ లోహముతో చేయబడింది

ఎ) ఇనుము బి) వెండి సి) బంగారము

747) ఈ ధనస్సును ఎక్కుపెట్టలేకపోయిన వారు

ఎ) సురగణాలు బి) అసుర- రాక్షస సి) గంధర్వ యక్ష కిన్నెర

డి) అందరు

748) మానవులు ఈ ధనస్సును

ఎ) వంచగలరు బి) వంచలేరు

749) ఈ ధనస్సు యొక్క నారిత్రాడును

ఎ) కట్టలేరు బి) సంధించలేరు సి) కదల్పలేరు డి) అన్నియును

750) ధనస్సును చూచిన శ్రీరాముడు విశ్వామిత్రునితో ఏమనెను

ఎ) హస్తముతో స్పృశించెదను బి) ఎక్కుపెట్టుటకు ప్రయత్నించెదను

సి) రెండును

751) విశ్వామిత్రుడు ఏమని సమాధానమిచ్చెను

ఎ) అలాగే చేయుము బి) ప్రయత్నించుము సి) ఆలోచింపుము

752) శ్రీరాముడు శివధనస్సును ఎచట పట్టుకొనెను

ఎ) మొదటి భాగమున బి) మధ్య భాగమున సి) చివరి భాగమున

753) ధనస్సును ఎక్కుపెట్టుకు విశ్వామిత్రునితో బాటు అంగీకరించిన వారు

ఎ) సామంతులు బి) మంత్రులు సి) జనకుడు

754) శ్రీరాముడు శివధనస్సును ఏవిధముగ ఎక్కుపెట్టెను

ఎ) అతికష్టము బి) సామాన్యముగ సి) అనాయాసముగ

755) దానిని ఎక్కుపెట్టుటకు నారిత్రాడును ఎంతవరకు లాగెను

ఎ) బిగియునంతవరకు బి) చెవుల వరకు సి) చివరి వరకు

756) నారిత్రాడును లాగినపుడు ఏమి జరిగినది

ఎ) ధనస్సు బాగా వేయుటకు అనుకూలముగ నున్నది

బి) విరిగిపోయినది

757) ధనస్సు విరిగినపుడు వచ్చిన ధ్వని ఏ విధముగ ఉన్నది

ఎ) పిడుగు పడినట్లు బి) పర్వతము బ్రద్దలైనట్లు సి) రెండును

758) ఆ శబ్దమును విని మూర్ఛ పొందనివారు

ఎ) మంత్రులు బి) మహర్షులు సి) విశ్వామిత్ర జనక రామలక్ష్మణులు

డి) అందరు

759) జనక మహారాజు విశ్వామిత్రునితో ఏమనెను

ఎ) నా కుమార్తెయైన సీతను రామచంద్రునికిచ్చి వివాహము చేయుదును

బి) రెండు వంశముల కీర్తిప్రతిష్ఠలు పెరుగును సి) రెండును

760) జనకునికి సీత ఎటువంటిది

ఎ) కుమార్తె బి) ప్రాణముతో సమానమైనది సి) రెండును



**పరమపూజ్య సద్గురుదేవులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారికి**

**68వ జన్మదిన శుభాకాంక్షలు మరియు సాష్టాంగ వందనములు.**

పుట్టినపండుగ సందర్భమున శ్రీస్వామీజీ వారి దివ్యపాద పద్మముల సేవాభాగ్యాన్ని కల్పించినందులకు కృతజ్ఞులము. మాకు చిత్తశుద్ధిని, గురుభక్తిని, సద్బుద్ధిని, జ్ఞానాన్ని, త్యాగగుణాన్ని ప్రసాదించమని, జీవితాంతము మీ పాదదాసులుగా ఉండే భాగ్యాన్ని

అనుగ్రహించమని ప్రార్థిస్తూ-

శ్రీమతి వై. హరిప్రియ, U.K

శ్రీ ఆర్. హరీష్ కుమార్, U.K.

శ్రీమతి వై. విమల, అనంతపురం

శ్రీ వై. రామకృష్ణారెడ్డి, Rtd Lecturer అనంతపురం

కుమారి వై. కృష్ణప్రియ, M.Tech Asst. Professor, అనంతపురం



# శ్రీ స్వామీజీ వారి
# భారతసూక్తులు
## (శ్రీగణపతి సచ్చిదానంద వేదపాఠశాల రజతోత్సవ సందర్భంగ)

ధర్మరాజు భీష్మపితామహుని సమీపించి, "తాత! బ్రాహ్మణులు వేదాలు చదువుతున్నారు కదా! వేదాలు మంత్రాలు అని కూడ అంటారు. నిజంగ వేదమంత్రాలలో శక్తి ఉందా? అట్టి శక్తి మనకు ఉపయోగిస్తుందా? ఏదైన పూజ చేసిన తర్వాత పని ప్రారంభిస్తే కొన్ని సందర్భాలలో అది పూర్తవుతుంది. మరికొన్ని సందర్భాలలో విఫలమవుతోంది. పని పూర్తయితే వేదాలు గొప్పవి అంటారు. పూర్తి కాకపోతే కర్మఫలం అంటారు. ఎందుకు ఇలా జరుగుతుంది? వేదాలు చదివిన బ్రాహ్మణ పురోహితులను రాజులు గౌరవిస్తారు కదా! నిజంగ వేదమంత్రాలలో శక్తి ఉందా?" అని అడిగాడు. "బ్రాహ్మణుడు పఠించు వేదమంత్రాలకు ఇంద్రుడు, యముడు, దిక్పాలురు మొదలైన వారు కూడ భయపడతారుట కదా!" అని ఆశ్చర్యంతో అన్నాడు.

**"ఇంద్రో రాజా యమోరాజా ధర్మోరాజా తథైవచ"**

సర్వధర్మాలు వేదమంత్రాలలో ఉంటాయి. అందువలన వేదపండితులను గౌరవించాలి. దానికి సంబంధించిన కుబేర ముచుకుంద వాదాన్ని తెలియచేస్తాను" అన్నాడు భీష్ముడు.

పూర్వకాలంలో ముకుందుడనే మహారాజు ఉండేవాడు. అతడు భూలోకంలోని రాజులందరిని జయించి తన సామంతులుగు చేసికొన్నాడు. ధనాధిపతియైన కుబేరుని కూడ జయించి, అతని నుండి ధనాన్ని సంపాదించి, రాజ్యంలోని ప్రజలకు సేవ చేయాలనుకొన్నాడు. బలగర్వంతో కుబేరునిపై యుద్ధం ప్రకటించాడు. ముచుకుందుని దురాలోచనను గమనించిన కుబేరుడు రాక్షసుల సహాయంతో మార్గమధ్యంలోనే ముచుకుందుని సైన్యాన్ని సర్వనాశనం చేసాడు.

**"తతో వైశ్రవణోరాజా రాక్షసాన్ అసృజత్ తదా**
**తే బలాన్యవ మృద్నన్త ముచకుందస్య నైరుతాః"**

యుద్ధంలో అపజయం పొంది అవమాన భారంతో ముచకుందుడు కుమిలిపోయాడు. తన యొక్క దీనస్థితికి దైవబలం లేకపోవడమే కారణమని గ్రహించాడు. తన ఆస్థాన పురోహితుడు యుద్ధానికి తగిన సుముహూర్తమును నిర్ణయించలేదని, తన యొక్క అపజయానికి పురోహితుని మంత్రబలం సరిపోలేదని నిశ్చయించాడు. వెంటనే తన యొక్క అభిప్రాయాన్ని ఆస్థాన పురోహితునికి తెలియచేసి పలువిధాలుగ నిందించాడు.

రాజుగారు తనను నిందించినందుకు ఆస్థాన పురోహితుడైన వశిష్ఠుడు చాలా బాధపడ్డాడు. వెంటనే కఠోర నియమాలతో ఘోరతపస్సు చేసాడు. నిత్యం వేదపారాయణ చేసాడు. దైవపూజలు నిర్వర్తించాడు. వేదమంత్రాలను ఉపయోగిస్తూ హోమాదులను చేసాడు. హవిస్సులతో దేవతలను సంతోషపరిచాడు. తన యొక్క మంత్రబలంతో ముచుకుందుని సైన్యాలకు అత్యంత పరాక్రమాన్ని, ధైర్యసాహసాదులను అందించాడు.

**"తత ఉగ్రం తపస్తప్త్వా వశిష్ఠో ధర్మవిత్తమః**
**రక్షాంసి ఉపావధీత్ తస్య పన్థానం చాప్యవిన్దత"**

రాజపురోహితుడైన వశిష్ఠుడు తన మంత్రప్రభావంతో వీరులుగ తీర్చిదిద్దిన ముచుకుంద సైన్యం కుబేరుని సైన్యంపై విరుచుకుపడింది. మంత్రప్రభావంతో ఉన్న రాజసైన్యాన్ని కుబేరసైన్యం ఎదిరించలేకపోయింది. కుబేరుడు ఎన్ని విధాలుగ హెచ్చరికలు చేసిన వినకుండగ పరుగులు తీసింది.

సైన్యం యొక్క మానసిక స్థితిని కుబేరుడు గ్రహించాడు. కేవలం వేదమంత్రాల బలం వల్లనే ముచుకుందుడు ప్రకాశిస్తున్నాడని గ్రహించాడు. మంత్రబలం ముందు తన యొక్క బలం పనిచేయదని, దానిని ఎదిరించు శక్తి తనకు లేదని గ్రహించాడు. వెంటనే యుద్ధాన్ని ఆపుచేయించి, ముచుకుందునితో సంధి ప్రయత్నాలు ప్రారంభించాడు. 'ఈ రాజ్యాన్ని నీకు దానంగ ఇస్తాను గ్రహించు' అని కుబేరుడు ముచుకుందునికి సూచించాడు.

కుబేరుని మాటలు ముచుకుందునికి నచ్చలేదు. ఎవరో దయతలచి దానంగ ఇచ్చే రాజ్యం తనకు అవసరం లేదన్నాడు. మరియొకరి వద్ద భిక్షను స్వీకరించు స్వభావం తనకు లేదన్నాడు. వైదికమంత్ర బలం తనకు అండగ ఉన్నంతవరకు తనను ఎవ్వరూ ఎదిరించలేరు అన్నాడు. తన యొక్క బాహుబలంతో సంపాదించిన రాజ్యాన్ని మాత్రమే స్వీకరిస్తాను అన్నాడు.

"నాహం రాజ్యం భవద్దత్తం భోక్తుమిచ్ఛామి గుహ్యక ।
బాహువీర్యార్జితం రాజ్యమశ్నీయామితి కామయే ॥"

అనంతరం కుబేరుని ఆశీస్సులతో భూమండలంలోని అన్ని రాజ్యాలపై దండెత్తి రాజులందరిని తన సామంతులుగ చేసికొని ఏకచ్ఛత్రాధిపత్యంగ చాలాకాలం సుఖశాంతులతో పరిపాలించాడు.

కాబట్టి ధర్మరాజా! బాహుబలం కన్న బుద్ధిబలం గొప్పది. మంత్రాలు బ్రాహ్మణాధీనాలు. బ్రాహ్మణులు మంత్రాధీనులు. అందువలన వేదవేత్తలైన బ్రాహ్మణులను ఎల్లవేళల గౌరవించాలి" అని భీష్ముడు ఉపదేశించాడు.

శ్రీమతి శైలజ & శ్రీ సూర్యనారాయణమూర్తి గార్ల కు
పుత్రిక 03.04.2010 స్థిరవారం హైదరాబాదు లో జన్మించినది.
ఈ చిరంజీవి పై శ్రీ గురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

శ్రీమతి & శ్రీ తమ్మన హనుమంతరావు గార్ల ఏకైకపుత్రిక
చి॥ల॥సౌ॥ ధనలక్ష్మి
శ్రీ తవ్వా వెంకట కోటేశ్వరరావు గారి కనిష్ఠ పుత్రుడు
చి॥ సతీష్ కుమార్ ల
వివాహం 09.04.2010 శుక్రవారం అద్దంకిలో జరిగింది.
ఈ నూతన దంపతులపై శ్రీగురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

శ్రీమతి & శ్రీ ఆకెళ్ళ కామేశ్వరరావు గార్ల కనిష్ఠపుత్రిక
చి॥ల॥సౌ॥ రాధాకుమారి
శ్రీమతి & శ్రీ చింతా సూర్యప్రకాశరావు గార్ల కనిష్ఠ పుత్రుడు
చి॥ సూర్య వేంకట సత్య లక్ష్మి నరసింహమూర్తి (సురేష్) ల
వివాహం 20.05.2010 గురువారం రాత్రి అన్నవరంలో జరిగింది.
ఈ నూతన దంపతులపై శ్రీగురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

# శ్రీస్వామీజీవారి కామరూప క్షేత్ర సందర్శన

**నివేదిక: వంశీకృష్ణ ఘనపాఠి**

శ్రీ స్వామీజీ అస్సాం రాష్ట్ర రాజధాని గువహతి చెంతనున్న నీలాచల పర్వత శ్రేణులలో నెలకొనియున్న కామాఖ్య దేవాలయమును జనవరి 7-9, 2010 యందు సందర్శించారు. ఈ ప్రాంతమే శాస్త్రములందు ప్రాగ్జ్యోతిషపురమును, కామరూప దేశము గాను ప్రసిద్ధినొందినది. సమతల ప్రదేశములు లేక, కొండచరియలు, వనములతో నిండియున్న ఈ ప్రాంతము 'అసమ'గా పిలవబడి కాలక్రమేణ అస్సామ్‌గా స్థిరపడినది.

అష్టాదశ శక్తిపీఠముల ఆవిర్భావమును గురించి పురాణములందు ఈ విధముగా వివరించిరి:

దక్షయజ్ఞ ధ్వంసమనంతరము, సతీదేవి దేహమును తీసుకొని ప్రళయతాండవం చేస్తున్న ఉగ్రశివమూర్తిని శాంతింపచేయుటకై శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రము సహాయముతో సతీదేవి శరీరాన్ని వివిధ భాగములుగా ఖండించగా, అవి భూమిని చేరిన ప్రదేశములే శక్తిపీఠములుగా అవతరించినవని చెప్పబడినది.

శ్రీస్వామీజీ తమ అనుగ్రహభాషణమున, యిది సామాన్య ప్రజలకు అర్థమగుటకు ఒక కథారూపమున యిలా చెప్పబడినదని, అందలి నిజమయిన వేదాంత రహస్యము, అంతరార్థములు - ఆదిదంపతులు అయిన శివశక్తులు తమ సృష్టి కార్యక్రమును నిర్వహించుటకు ఈ ప్రదేశమును ఎంచుకొనుట చేత యిది కామ + ఆఖ్య = కామాఖ్యగా ప్రసిద్ధి చెందినదనియూ, అందువలననే యీ క్షేత్రమున తంత్రవిద్య ప్రసిద్ధి చెందినదనియూ, ప్రకృతి పురుష సంయోగమున ఆవిర్భవించిన యీ సృష్టియందు ఆ దేవీశక్తి సమయుక్తంగా వ్యాపించుటకై (యిదియే సుదర్శనము) సృష్టి సంరక్షకుడు శ్రీమహావిష్ణువు ప్రయత్నించాడని, తత్ఫలితముగానే అష్టాదశ పీఠములు ఆవిర్భవించినవనియూ - వివరించిరి. మాయా ప్రభావమున గోచరమయ్యే ఈ ప్రపంచావిర్భావము శివ-శక్తుల అవినాభావ సంబంధము

వలననే జరుగుటచే యిది కామరూప క్షేత్రముగాను, యిచ్చట శక్తి కామాఖ్య లేక కామరూపిణిగానూ, శివమూర్తి శుక్రేశ్వర మహాదేవునిగాను కొలువబడుచున్నారని, ఈ యిద్దరి సంయోగము బ్రహ్మపుత్ర నదీమధ్యమందలి 'ఉమానంద' ద్వీపమున జరిగినదని వివరించిరి. ప్రకృతి స్వభావమును తెలిపే దశ మహావిద్యలు యిచ్చట నుంచే ప్రసిద్ధి గాంచినవి.

శ్రీ స్వామీజీవారు అష్టాదశ శక్తిపీఠముల గూర్చి ప్రవచనమును రికార్డింగు చేస్తున్న ఆ సమయముననే మలేషియా నుంచి వచ్చిన ఒక న్యాయమూర్తి గువహతి యందు తమకు కలిగిన అనుభవమును శ్రీ స్వామీజీకి తెలిపిరి. అదే సమయముననే కామరూపదేవి దర్శనము కూడ అగుటచే శ్రీస్వామీజీ వెంటనే యీ శక్తిక్షేత్ర సందర్శనకు బయలుదేరిరి. శ్రీ ఎ.వై.వి. కృష్ణ, డి.ఐ.జి ఆఫ్ పోలీస్, శ్రీ నాగరాజ, శ్రీ రాజీవ్, శ్రీ దిలీప్, శ్రీ కృష్ణ పురాణిక్ మరియు స్థానిక భక్తులు యీ ప్రయాణ ఏర్పాట్లకు సహాయక పర్యవేక్షణల నందించిరి.

జనవరి 7, 2010న కామాఖ్య దేవాలయము నందలి సౌభాగ్య కుండమందలి పవిత్ర జలములతో సంప్రోక్షణ, దేవీపూజా కార్యక్రమములను శ్రీస్వామీజీ నిర్వహించిరి. 8వ తేదీన బ్రహ్మదేవులచే ప్రతిష్ఠించబడి పూజింపబడినవిగా ప్రసిద్ధి చెందిన నవగ్రహ దేవాలయమును సందర్శించిరి. నవగ్రహములన్నీ శివలింగాకారములో ఉండుట యిచ్చటి ప్రత్యేకత. తదుపరి కామకోటి పీఠము వారిచే నిర్మించబడిన పూర్వ తిరుపతి బాలాజీ మందిరమును, అనంతరము వశిష్ఠ మహర్షి శివైక్యము చెందిన ప్రదేశముగా ప్రసిద్ధి చెందిన వశిష్ఠాశ్రమమును సందర్శించిరి.
మధ్యాహ్నమున మోటారుబోటులో భక్తులతో కూడి బ్రహ్మపుత్ర యందలి ఉమానంద ద్వీప ప్రదక్షిణ గావించి, శుక్రేశ్వర దేవాలయమున స్వామికి పూజలను గావించిరి. సంతానహీనులు ఈ రెండు దేవాలయములందు భక్తిశ్రద్ధలతో పూజించిన మంచిదని యిచ్చటి ప్రజల ప్రగాఢ విశ్వాసము.

సాయంకాలమున పోలీసుశాఖ ఉన్నతాధికారులు శ్రీస్వామీజీని సందర్శించి రాష్ట్ర శ్రేయస్సుకు, అభివృద్ధికై ప్రార్థించి ఆశీస్సులను పొందిరి.

9వ తేదీన దేశ ఈశాన్య ప్రాంతమున గల ఏకైక వేదపాఠశాల - అస్సాం వేద విద్యాలయమును సందర్శించిరి. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణ పురాణిక్, కోశాధికారి శ్రీ ఖండేల్‌వాలా ప్రభృతులు స్వాగతములు పలుకగా, శ్రీ స్వామీజీ యచ్చటి వేదవిద్యార్థులను ఆశీర్వదించి, పాఠశాలకు తగు ధనసహాయమును అందజేసిరి.

**ఒరిస్సా రాష్ట్ర సందర్శన:**

తూర్పు భారత ప్రాంతములలోని క్షేత్ర సందర్శనను కొనసాగిస్తూ అస్సాం రాష్ట్రము నుంచి జనవరి 9, 2010న ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌కు చేరుకొన్న శ్రీస్వామీజీకి శ్రీ పేర్ల బాలాజీ, మహేష్ కుమార్ మొదలయిన భక్తులు స్వాగతము పలికిరి.

ప్రాచీన కాలము నుంచి ఉత్కళ దేశము, కళింగ దేశముగా ప్రసిద్ధి పొందిన యీ రాజ్యము అశోకుడు మొదలైన ప్రసిద్ధ చక్రవర్తుల పాలనలో ఎంతగానో ఖ్యాతినొందినది. 12వ శతాబ్దములో పూరి పట్టణమున నిర్మించిన జగన్నాథ దేవాలయము ద్వారా ప్రఖ్యాత విష్ణు క్షేత్రముగా ప్రసిద్ధినొందిన యీ ప్రాంతమున అంతకు ముందు కాలము నుంచి శివ, శక్తి క్షేత్రములు కూడా నెలకొనియున్నవి.

స్థానిక పండితుల కథనము ప్రకారము ఈ ప్రాంతమున విష్ణుమూర్తి తన నాలుగు చేతులయందు ధరించిన శంఖ చక్ర గదా పద్మములకు ప్రతీకగా నాలుగు మహత్తర దేవాలయములు కలవని ప్రతీతి. ఈ దేవాలయ వాస్తు పరిశీలన కూడా ఈ విషయమును ధృవపరుస్తున్నది. ఆ నాలుగు దేవాలయములు

1. శంఖము - పూరీ జగన్నాథ దేవాలయము
2. చక్రము - కోణార్క సూర్య దేవాలయము
3. గద - జాజ్‌పూర్ (గిరిజాదేవి ఓడ్యాణ క్షేత్రము)
4. పద్మము - భువనేశ్వర్ (లింగరాజస్వామి దేవాలయము)

శ్రీస్వామీజీ తమ గత పర్యటనలో పూరీ, కోణార్క్ ఆలయ సందర్శన గావించినందున, ప్రస్తుత పర్యటనయందు మిగిలిన జాజ్‌పూర్, భువనేశ్వర్‌లను సందర్శించవలెనని నిశ్చయించిరి.

ప్రాచీన కాలమున యజ్ఞపూర్‌గా ప్రసిద్ధిగాంచిన ప్రస్తుత జాజ్‌పూర్‌ను శాక్త సాంప్రదాయమున ఓడ్యాణ పీఠముగా వ్యవహరిస్తున్నారు. ఓడ్యాణమనగా నడుము చుట్టూ నాభిప్రదేశమున అలంకరించబడే ఆభరణము. హఠయోగ శాస్త్రమున ఓడ్యాణబంధము– మూలబంధము, జలంధర బంధములతో కలిసి సాధకునియందు కుండలినీ శక్తిని మేలుకొలుపుటయందు మిక్కిలి ప్రాముఖ్యము వహించియున్నది. ఈ విధముగా ఈ ప్రాంతము దేవీభక్తులకు, హఠయోగ సాధకులకు పవిత్ర క్షేత్రముగా ప్రసిద్ధిగాంచినది. సతీదేవి నాభి భాగము యీ క్షేత్రమున నుండుట చేత యిది నాభిగయగా కూడ ప్రసిద్ధిగాంచినది. (బీహార్ రాష్ట్రమందలి గయ శిరోగయ, ఆంధ్రప్రదేశ్ నందలి పీఠాపురం పాదగయలుగా వ్యవహరించబడుచున్నవి). గిరిజా దేవాలయము చెంతనున్న నాభికుండమునందు పితృదేవతలకు పిండప్రదానము భక్తులు అనాది కాలము నుంచి కావిస్తున్నారు. ప్రతిదినము కొన్నివేల పిండములు యిచ్చట సమర్పిస్తున్ననూ, ఈ కుండము యింతవరకు నిండకపోవుట ఈ క్షేత్ర విశేషము. వైతరణీ నది పరీవాహక ప్రదేశమున ఈ ప్రాంతమున 10 కి.మీ॥ పరిధిలో కొన్ని వేల శివాలయములు కలవు.

గిరిజాదేవి దేవాలయమును సందర్శించి శ్రీ స్వామీజీ, 'విరజ'గా కూడా ప్రసిద్ధిచెందిన గిరిజాదేవికి పూజలు చేసిరి. అనంతరము బాగలముఖి, ఈశానేశ్వర శివాలయములను సందర్శించిరి. ఈ పురాతనాలయమున కల సహస్రకోటి శివలింగ క్షేత్రమును కూడా సందర్శించిరి. యిచ్చటనే కల ముక్తిమంటపమున శ్రీస్వామీజీ భక్తజన శ్రేయస్సుకై ప్రార్థనలు సలిపిరి.

**భువనేశ్వర్:**

సకల భువనములకు ప్రభువయిన లింగరాజు నెలకొనియున్నందున ఈ ప్రదేశము భువనేశ్వర్‌గా ప్రసిద్ధిగాంచినది. పేరునందు శివసంబంధము

గోచరిస్తున్ననూ, ప్రధాన దేవాలయ గోపురమున శివుని త్రిశూలము గాని, విష్ణు చక్రము గానీ గోచరించక, శ్రీరాముని ధనస్సు నెలకొనియున్నందున యిది హరిహర క్షేత్రముగా భావించబడుచున్నది.

11వ శతాబ్దమున జజాతి కేసరి, లలాతెందు కేసరి ప్రభువులచే నిర్మించబడిన ఈ దేవాలయమునకు మిక్కిలి ప్రసిద్ధిగాంచిన చరిత్ర కలదు. పూరీ యందు జగన్నాథ దేవాలయము నిర్మాణమునకు ముందు జగన్నాథుడు యిచ్చటనే నివసించియుండెను. స్థానిక ప్రభువు స్వప్నమున స్వామి, సకల దేవతలకు యిచ్చట లక్ష దేవాలయములు నిర్మించమని ఆదేశించెను. విశ్వకర్మ సహాయమున ఈ బృహత్తర కార్యక్రమము నిర్వహించబడెను. కానీ ఆఖరి దేవాలయ నిర్మాణము నిర్దేశించిన కాలమున పూర్తికానందున, స్వామి పూరీ క్షేత్రమునకు తరలివెళ్ళిరి. ఊహించని ఈ పరిణామానికి ఖిన్నులైన రాజులు స్వామిని ప్రార్థించగా, స్వామి ఈ దేవాలయము నందు, యిచ్చటి భూగర్భమునగల లింగరాజమును స్థాపించవలసినదిగానూ, యిక నుండి ఈ క్షేత్రము శైవ, వైష్ణవ సాంప్రదాయములు రెండింటికి ప్రతీకగా నంది, గరుడ వాహనములు కలిగియుండునని ఆనతిచ్చెను. ప్రభువు ఆజ్ఞ ప్రకారము గర్భగుడియందు త్రవ్వగా లభ్యమైన మహత్తర శిలను, సాలిగ్రామముగాను, శివలింగము గాను ప్రతిష్ఠించిరి.

జనవరి 12, 2010న ఈ దేవాలయమును శ్రీస్వామీజీ సందర్శించి, మూలమూర్తికి అభిషేక పూజాదులు నిర్వహించిరి. ఈ కార్యక్రమమున శ్రీస్వామీజీవారి ప్రియశిష్యులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ గిరిధర్ గొమాంగ్ కూడ పాల్గొనిరి.

స్థానిక ఆంధ్ర కల్చరల్ అసోసియేషన్ భవనమున- భువనేశ్వర్ మరియు కటక్ నగరములందలి ఆంధ్ర అసోసియేషన్ వారు సంయుక్తముగా ఆదివారం సాయంకాలమున ఏర్పాటు చేసిన సన్మాన సభయందు శ్రీస్వామీజీ పాల్గొని స్థానిక భక్తులను ఆశీర్వదించిరి.

కటక్ నగరమందలి ఆంధ్ర సంఘము 'ఐక్యత' వారు నిర్వహిస్తున్న వేంకటేశ్వర దేవాలయమును శ్రీస్వామీజీ సందర్శించి, తమ అనుగ్రహభాషణమున

తమ ఈ తూర్పు రాష్ట్రమండలి క్షేత్ర సందర్శన ఫలమును, తమ ఆంధ్ర రాష్ట్ర పర్యటన రద్దయినందుకు బదులుగా, ఆంధ్ర భక్తులకు సమర్పిస్తున్నట్లు తెలిపిరి. శ్రీ ప్రణవ్ ప్రకాష్ దాస్, జాజ్‌పూర్ ఎమ్.ఎల్.ఎ శ్రీ స్వామీజీని దర్శించి ఆశీస్సులందుకొనిరి. స్థానిక ప్రముఖ వైద్యులు డా॥ గోపాల్ చంద్రకౌర్ గారి గృహమును సందర్శించి శ్రీ స్వామీజీ భువనేశ్వర్‌కు పయనమయిరి.

## అమ్మఒడిని ఆదరిద్దాం

పసితనంలో భగవంతుడిచ్చిన ఆసరా అమ్మఒడి!

వార్ధక్యంలో పూజ్య గురుదేవులు ప్రసాదించిన ఆలంబనే- అమ్మ ఒడి! వార్ధక్యం ఓ శాపం అనే భావన తప్పు. వేదమాత దృష్టిలో వార్ధక్యమే అభివృద్ధి.

ఈ అనుభూతి నిరాధార మహిళా వృద్ధులందరికీ అందాలనే అనుగ్రహంతో గురుదేవులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ హైదరాబాదులో స్థాపించిన వృద్ధాశ్రమమే అమ్మఒడి।

ఈ అమ్మఒడిని మనమంతా ఆదరిద్దాం। దీనికోసం మనం మన ఇళ్ళలో జరిగే రకరకాల కార్యక్రమాల సందర్భంగా రూ.2000- అమ్మ ఒడికి విరాళంగా అందిద్దాం! మన పేరుతో నిర్దేశించిన రోజున దత్తపీఠంలో పూజ జరుగుతుంది. ప్రసాదం మన ఇంటికి వస్తుంది. వీలుంటే మనం 5 మంది దాకా ఆరోజున అమ్మఒడికి వెళ్ళి అన్నప్రసాదం స్వీకరించవచ్చు.

మీరు బ్యాంకు డి.డి. లను అవధూత దత్తపీఠ ట్రస్టు (ఆర్) పేరుతో హైదరాబాదులో చెల్లే లాగా తీసుకుని పోస్టులో పంపవచ్చు. (ఫోన్ - 08418-255123, 040- 27765047) అడ్రసు: అమ్మఒడి, ఎస్.జి.ఎస్. అవధూత దత్తపీఠం, ఏర్ ఫోర్సు అకాడమీ రోడ్, దుండిగల్, హైదరాబాదు- 500043.

శ్రీమతి & శ్రీ జూపూడి మల్లిఖార్జునవరప్రసాద్ గార్ల పుత్రుడు

చి॥ వెంకట సుబ్బరావు పవన్ కుమార్

శ్రీ రావిపూడి రామలింగేశ్వరరావు గారి కనిష్ఠపుత్రిక

చి॥ల॥సౌ॥ లక్ష్మిసుజాత ల

వివాహం 27.03.2010 స్థిరవారం గుంటూరులో జరిగింది.

ఈ నూతన దంపతులపై శ్రీగురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

## పరమపూజ్య శ్రీస్వామీజీవారి 68వ జన్మదినోత్సవాల సందర్భముగా

## శ్రీబాబా రామ్‌దేవ్ గారు చేసిన ప్రవచనము

(దీ.25.05.10 - నాదమంటపం)

హిందీ అనువాదం- జి. సుగుణమ్మ

ఓం అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

నాదమంటపంలో ఎవరి యొక్క పవిత్రమైన సన్నిధిలో మనందరం కృతార్థులమయ్యామో, నా మనస్సును పడిపేవాడు ఏమి చెపుతున్నాడంటే, బాబా రామ్‌దేవ్ పసితనం కనిపిస్తోంది. తండ్రి దగ్గరకు వస్తే కొడుకునే అవుతానుగా!

మన పెద్ద గురువు, సన్యాసి. ఆయన మనకు ఆచార్యరూపంలో ఉన్నారు. మరియు తండ్రి రూపంలో కూడా ఉన్నారు. అయితే ఆచార్యరూపంలో ఉండి జ్ఞానాన్ని ఇస్తున్నాడు. 'పాతీ రక్షతి ఇతివ పితా' వారు అజ్ఞానం నుంచీ, అంధకారం నుంచీ మరియు ఈ ప్రపంచంలోని అన్ని దుఃఖాల నుంచీ మనలను రక్షిస్తారు. అందుచేత ఆచార్యుడు తండ్రి కూడా అవుతాడు.

స్వామీజీవారి ఈ ఉపాధికి 68 సంవత్సరాలు నిండిన సందర్భంగా నా అనేక వందనాలు. వంద సంవత్సరాల కంటే ఎక్కువగా ఉంటూ ఇదే విధంగా మాకు ఆశీస్సులు ఇవ్వమని ప్రార్థిస్తున్నాము.

స్వామీజీవారు వంద సంవత్సరాల కంటే ఎక్కువగానే ఉంటారు. ఎందుకంటే ఆయన జీవితమంతా సంగీతమయమై ఉంది. సంగీతం ఆనందాన్ని ఇస్తుంది. సంగీతం డీజనరేషన్‌ను క్రమబద్ధం చేస్తుంది. జీవనవిధానంలో ఉన్న అనారోగ్యాన్ని తగ్గిస్తుంది. మన హృదయాన్ని పవిత్రం

చేస్తుంది. మనస్సుకు శాంతినిస్తుంది. మన జీవితంలో ఉత్సాహాన్ని, మానవత్వాన్ని నింపుతుంది. మనిషిని నిజమైన మనిషిగా చేస్తుంది.

ఈ సంగీతం అనేది స్వామీజీకి వృత్తి కాదు, సంస్థ కాదు. ఆయన పూర్తి జీవితమంతా సంగీతమే. ఒక మహాపురుషుడి జన్మ, ఒక గొప్ప ఉద్దేశ్యం కోసం జరుగుతుంది. ఈరోజు కోట్లమంది ఒత్తిడితో అశాంతిని పొందుతున్నారు. అటువంటి లక్షల కోట్లమందికి పూజ్య స్వామీజీ వారి పేరే చాలు.

'గణ'మంటే సమూహం. 'పతి' అంటే ప్రభువు. 'సత్' అంటే సత్యము. 'చిత్' అంటే చైతన్యము. 'ఆనంద'మంటే ఎక్కడ దుఃఖం పూర్తిగా నశిస్తుందో అదే ఆనందం.

పూజ్య స్వామీజీవారు వ్యక్తుల సమూహానికీ, దేశాల సమూహానికీ, సముదాయాల సముహానికి, జాతుల సమూహానికి, భిన్న భిన్న వర్గాలకు తమ ఆధ్యాత్మిక శక్తితో స్నేహం చేయిస్తున్నారు. అందరికీ ఆనందాన్ని చేకూరుస్తున్నారు.

నేను అయితే ప్రతిరోజూ భగవంతుడు రూపాన్ని సచ్చిదానందుడే అనుకొంటాను. జయకారం చెప్పాలనుకొంటే 'సచ్చిదానంద్ భగవాన్ కీ జై! భారత్ మాతా కీ జై! గౌ మాతా కీ జై! గంగామాతాకీ జై!'

స్వామీజీ! ఇప్పుడు నాకు అర్థమయ్యేలా చెప్పండి. సచ్చిదానందం అంటే ఏమిటి? ఒక కొత్త భగవంతుడా? అని అడిగినప్పుడు నేను అన్నాను. ఆ భగవంతుడైతే అందరి లోపలా నిండి ఉన్నాడు.

అందరూ చెప్పండి.

సద్గురు దేవ్! గణపతి సచ్చిదానంద మహారాజ్ కీ జై!

ఈ రోజు ఆ భగవంతుడే అందరి ఎదుట ప్రకటమయ్యాడు. ఆ భగవంతుడి నుంచి ఏది సత్యంగా ప్రకటమైనదో అది సచ్చిదానందుడు అయ్యింది. అందుకని మనం కూడా సచ్చిదానందులమవ్వాలి. అంటే దీనిలోని అర్థం సింహాసనం మీద కూర్చోమని కాదు.

స్వామీజీ వారు ఉత్తరాధికారిని నియమించారు. ఆ ఉత్తరాధికారే శ్రీదత్తవిజయానంద తీర్థస్వామీజీవారు.

కానీ మనందరం కూడా, ఇక్కడ ఎంతమంది శిష్యులు ఉన్నారో, అనుసరిస్తున్నారో, ఇంతమంది కూడా స్వామీజీవారికి ఉత్తరాధికారులే. కానీ సింహాసనానికి కాదు. జ్ఞానానికి ఉత్తరాధికారులు.

గురువుల జ్ఞానము, జీవనము, చరిత్ర, ఆచరణ, వారి వాక్కులు, మరియు సంపూర్ణమైన ఆధ్యాత్మికతయే వారి సామ్రాజ్యము. దానికి మనమందరం ఉత్తరాధికారులము.

భౌతికంగా పూజ్య స్వామీజీ వారి ప్రతిరూపమైన ఉత్తరాధికారి మన పూజ్య శ్రీదత్తవిజయానంద తీర్థ స్వామీజీ. ఆయనే ఆధ్యాత్మిక ఉత్తరాధికారి కూడా.

స్వామీజీవారు తమ ధ్యానం, ప్రేమ, కరుణ, వాత్సల్యాన్ని ఆయనలో రూపొందించారు. అందుకనే స్వామీజీవారు మనకు ఎంత ప్రీతి పాత్రులుగా ఉన్నారో, దత్త విజయానంద తీర్థస్వామీజీవారు కూడా అంతే ప్రీతిపాత్రులుగా ఉన్నారు.

స్వామీజీ ఏమి చేసినా చాలా అందంగా చేస్తారు. ఇక్కడ ఒక్కొక్క కణమూ, ఒక్కొక్క ఇటుక, ఒక్కొక్క రాయి, ఒక్కొక్క చెట్టు, ఒక్కొక్క మొక్కా, ఇక్కడ కనిపించే ప్రతి ఒక్కదానిలో దివ్యత్వము కనిపిస్తుంది. ఎందుకంటే దాన్ని సచ్చిదానందంగా చేస్తున్నారు. దానిలో భగవత్తత్వాన్ని నింపుతున్నారు.

జీవితంలో నాలుగు స్థాయిలు ఉన్నాయి. మొదటిది పశుత్వం, రెండవది మనుష్యత్వం, మూడవది దేవత్వం, నాల్గవది సచ్చిదానంద స్వరూపం, అతిదేవత్వం, అతి మానవత్వం, జీవన్ముక్తి, స్థితప్రజ్ఞత్వం. పూజ్య స్వామీజీవారి పేరు, పని దానికోసమే!

పశువంటే ఎవరు? తన కోసం జీవించేవాడు. శరీరం, మనస్సు, ఇంద్రియాలయొక్క ఆకలిని చంపటానికి జీవిస్తాడు. సమాజానికి ఏమీ ఇవ్వడు కానీ తీసుకొంటూ ఉంటాడు. వాడే అసురుడు. మనుష్యుడు తన

ఆత్మబలాన్ని సరిగ్గా ఉపయోగించుకోడు. సమృద్ధి, అభివృద్ధి, ఔన్నత్యాన్ని పొందుతాడు కానీ మానావమానాలలో, సుఖదుఃఖాలు పొందుతున్నాడు. లాభనష్టాలలో మంచి, చెడూ పొందుతున్నాడు. కనీసం పదిశాతం దానం చేస్తాడు. కానీ దేవతలైతే పదిశాతం తమకోసం ఉంచుకొని తొంబై శాతం దానం చేస్తారు. అతి దేవత్వాన్నీ, అతి మానవత్వాన్ని పొందినవారు మహాపురుషులైన ఋషులు. ఆ జీవన్ముక్తులు ఎవరైతే ఉన్నారో, వారు తమకోసం ఏదీ ఉంచుకోరు. అంతా అందరికీ సమర్పిస్తారు. భగవంతుడికి అర్పిస్తారు.

దేవతలైన మహాపురుషులు ఈ విధంగా ప్రవర్తిస్తారు. వారినే సచ్చిదానందస్వరూపులని అంటాము. వారే మన పూజ్య శ్రీసచ్చిదానంద స్వామీజీ.

చూడండి ఆయన గడ్డం బాగా తెల్లగా నెరిసిపోయింది. కానీ ఆయన లోపల బాగా పరీక్షించి చూడండి. పసితనం ఉంది.

బాలుడెలా ఉంటాడు? నిర్మలంగానూ, పవిత్రంగానూ, అహంకారం లేకుండానూ, కోపం లేకుండానూ ప్రతిస్పందన లేకుండా ఉంటాడు.

స్వామీజీవారిలో బాలుడిలోని నిర్మలత్వం, పెద్దవాడిలోని జ్ఞానము, సన్న్యాసిలోని సమర్పణా భావము, గొప్ప పురుషుడిలోని ఆచరణ ఉన్నాయి.

స్వామీజీ వారు సంగీతాన్ని గానం చేస్తే అందులో వివిధరకాలైన దివ్యత్వం ఉంటుంది. స్వామీజీయొక్క సంగీతం సృష్టి అంతటా వినిపిస్తుంది. సృష్టి అంతా ప్రతిధ్వనిస్తుంది.

నేను యోగసాధకుడిని. ప్రజలకు జీవితంలో యోగం వల్ల శుద్ధి కలుగుతుంది. యోగం గురించి ఒక్క మాటలో చెప్పాలంటే సంపూర్ణ భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతి యొక్క సారమే యోగము. యోగంవల్ల ఏమవుతుంది? అంతా శుద్ధమవుతుంది. దానివల్ల వ్యక్తి శుద్ధుడవుతాడు.

శారీరకశుద్ధి, మానసికశుద్ధి, ఆచరణ శుద్ధి, వాక్శుద్ధి, వ్యవహారశుద్ధి, శీలశుద్ధి, ధనశుద్ధి, ప్రాణశుద్ధి, బుద్ధిశుద్ధి అన్నీ శుద్ధమవుతాయి. ఎవరైతే శుద్ధుడయ్యాడో వాడు బుద్ధుడవుతాడు.

అందరూ బుద్ధులు అవ్వాలి. అందరూ జ్ఞానాన్ని పొందాలి. బుద్ధత్వాన్ని పొందాలి. మన జీవితంలో ఈ బుద్ధత్వం వచ్చుగాక! ఎవరైతే శుద్ధుడయ్యాడో, వారికి బాహ్యమైన అశుద్ధిని, అశుభాన్ని, అసురత్వాన్ని, చీకటిని, అపరాధాన్నీ, భ్రష్టాచారం, అన్యాయం, తన సాధనవల్ల, తపస్సువల్ల, శక్తివల్ల దీనినంతటినీ నాశనం చేస్తాడు. మన లోపల ఉన్న ఈ రాక్షసత్వాన్ని నాశనం చెయ్యాలి. ఈ భారతదేశంలో ఏ రాక్షసత్వం ప్రబలిపోయిందో దానిని నాశనం చెయ్యాలి. ఈ భారతదేశాన్ని మళ్లీ ఋషుల దేశంగా మార్చాలి. ఇదే మనయొక్క గొప్ప ధ్యేయం!

సోదర, సోదరీమణులారా! భారతదేశం ఈ విశ్వానికే నాయకత్వం వహించేది. ఆధ్యాత్మిక దృష్టితో, ధార్మికదృష్టితో, చారిత్రక దృష్టితో, నైతిక దృష్టితో, రాజనీతి దృష్టితో పూర్తి ప్రపంచానికి శిక్షావ్యవస్థ, చికిత్సా వ్యవస్థ, న్యాయవ్యవస్థ, ప్రపంచానికంతటికీ ప్రాణం పోసింది.

ఒకప్పుడు ప్రపంచానికి నాయకత్వం వహించింది మన దేశం. పేదరికంలో ఒకటవ నెంబరు కాదు. అధికారంలో మొట్టమొదటిది. ఇప్పుడు పవర్‌లో నెంబరు కాదు. పేదరికంలో నెంబర్ వన్ అయ్యింది. మనం మొదట సదాచారంలో నెంబర్ వన్‌గా ఉండేవాళ్లం. ఇప్పుడు దురాచారంలో.

ఇది చాలా సిగ్గుపడవలసిన విషయం. మొదట మనం విశ్వాసంలో, విజాయితీలో, చరిత్రలో గొప్ప తరగతిలో ఉండేవాళ్లం. కానీ ఇప్పుడు కింద తరగతిలో ఉన్నాం. అవినీతి, హింస వీటితో ఉన్నాం. ఇప్పుడు మనందరం బాగుపడాలి. దేశాన్ని బాగు చేసుకోవాలి. దాని కోసం యోగం యొక్క సహాయం తీసుకున్నాను. మనందరిలో ఆత్మగౌరవం జాగృతం కావాలి. ఆత్మస్వరూపంయొక్క స్మృతిలో మనం ఎప్పుడూ ఉండాలి.

ఒక్క క్షణమైనా మనకు అకర్మణ్యత్వము, అజ్ఞానము, అశుభము రాకూడదు. ఎప్పుడూ పుణ్యభావాలయొక్క ప్రవాహం లోపల ఉండుగాక!

మనం భగవంతుడి ప్రతిరూపాలుగా జీవించెదము గాక! మన ద్వారా ఈ భూమి మీద మానవులు భగవంతుడి యొక్క అస్థిత్వాన్ని ప్రకటించుగాక! పరమసత్యానికి ప్రతినిధిగా జీవించెదము గాక! నాకీ రోజు పరమపూజ్య శ్రీస్వామీజీవారి ఆశీస్సులు లభించాయి.

స్వామీజీ హరిద్వార్ వచ్చినప్పుడు నేను ఆశీస్సులు తీసుకోవటానికి ఇక్కడికి కూడా వస్తానని మాట ఇచ్చాను. వచ్చాను. ఈ కలయిక స్థిరంగా ఉండేదే. నేను వస్తూ ఉంటాను.

ఇలా రావటం మొదటిదీ కాదు, ఆఖరిదీ కాదు. ఇది ప్రవాహం లాగా శాశ్వతమైనది. స్వామీజీ ఎంతమంది భక్తులు ఉన్నారో, ఇప్పుడు గణపతి సచ్చిదానంద స్వామివారి ఆశ్రమం, రామదేవ్ ఆశ్రమము రెండు కాదు. రెండూ ఒకటైపోయాయి.

'ఏకో బ్రహ్మ ద్వితీయో నాస్తి, ఏకం సద్విప్రం బహుధా వదంతి' మన శ్రీధరరావు గారు ఆంధ్రప్రదేశ రాజ్య అధ్యక్షులు. అక్కడ వ్యవహారాన్ని నిర్వహిస్తున్నారు. ఇది కూడా స్వామీజీవారి కృపే. దీనికోసం కూడా వారికి ప్రణామాలు అర్పిస్తున్నాను.

నేను అందరినీ ఆహ్వానిస్తున్నాను, ఆశిస్తున్నాను. మనందరం ఈ భూమి మీద స్వర్గాన్ని ప్రతిష్ఠించుకొందాం. మన బాలస్వామివారు ఇప్పుడు నాకు గురుసోదరులయ్యారు. వారిలోని సరళత్వము, నమ్రత, ప్రేమ, సహనశీలత్వము, వారికీ, ప్రాతస్స్మరణీయులు, వందనీయులు అయిన శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారికి నామీద పూర్తి ప్రేమ ఉన్నది.

ఆధ్యాత్మికమైన ఆశీస్సులు, ప్రత్యక్షంగా, పరోక్షంగా భావనాత్మకంగా, ధ్యానమయంగా, వ్యక్తిగతమైన, సామూహిక ఆశీస్సులు మాపై ఉన్నాయి.

మళ్లీ చెప్పుతున్నాను. స్వామీజీవారు శతాయువే కాకుండా, పూర్ణాయువే కాకుండా, మృత్యుంజయుడై మాకు ఆశీస్సులు అందించుగాక! జయగురుదత్త

ధారావాహిక

# పురాతన భారతీయ విజ్ఞానశాస్త్ర శాఖలు

## (I-SERVE వారి పరిశోధనలు)

### ముందు మాట

మానవజాతియొక్క ప్రాచీనతకు వాఙ్మయం వేదం. ఇది మానవ నిర్మితం కాదు. అందుకనే దాన్ని అపౌరుషేయం అంటారు. అందువల్లనే వేదానికి వయస్సు లేదని సనాతన భారతీయులు ప్రతిపాదించారు. ఆధునిక చారిత్రకులు మాత్రం వేదాల వయస్సును నిర్ణయించటానికి అనేక ప్రయత్నాలు చేశారు. ఇంకా చేస్తూనే వున్నారు కూడా!

ఈనాటి ఆధునిక చరిత్రవేత్తల్లో ఎక్కువ మంది వేదాల వయస్సు సుమారుగా ఎనిమిది వేల సంవత్సరాలని అంటున్నారు.

ప్రారంభ కాలంలో వేదం అంతా ఒకే రాశిగా వుండేది. సుమారు ఐదు వేల సంవత్సరాల క్రిందట జీవించిన వ్యాసమహర్షి ఆ వేద రాశిని రెండు రకాలుగా విభాగం చేశాడు.

ఛందో బద్ధంగా వుండే వేద వాక్య రాశి ఋగ్వేదం. గద్యవాక్యాత్మకంగా వుండేది యజుర్వేదం. ఛందస్సుతో పాటు గానానికి అనుకూలంగా వుండేది సామవేదం. ఈ దృష్టితో వేదాలు మూడు. వాటి పేరు త్రయి. “ఇతి వేదస్త్రయస్త్రయీ” అని అమరకోశకారుడన్నాడు.

వేదానికి గల ప్రయోజనాలలో యజ్ఞం ముఖ్యాతి ముఖ్యమైనది. వేదరాశి ప్రతిపాదించిన యజ్ఞ ప్రక్రియలో హోత, అధ్వర్యుడు, ఉద్గాత, బ్రహ్మ అనే నలుగురు ఋత్విక్కులు ప్రధానులు. వీరి ఉపయోగిని అనువుగా వేదరాశిని విభజిస్తే-

1. హోతకు ఉపయోగపడే వేదభాగం పేరు ఋగ్వేదం
   దీనిలో ఛందో బద్ధ ఋఙ్మంత్రాలే వుంటాయి.

2. అధ్వర్యుడికి ఉపయోగపడే వేదభాగం పేరు యజుర్వేదం. దీనిలో గద్యాత్మక వేదవాక్యాలు అధికంగాను, ఋక్కులు తక్కువగానూ వుంటాయి.

3. ఉద్గాతకు ఉపయోగపడే వేదభాగం పేరు సామవేదం
దీనిలో గానానుకూల మంత్రాలే వుంటాయి.

4. బ్రహ్మకు ఉపయోగపడే వేదభాగం పేరు అథర్వణ వేదం.
దీనిలో ఋక్కులు, యజుస్సులు సంకీర్ణంగా వుంటాయి.

ఈ దృష్టితో వేదాలు నాలుగు. వాటినే చతుర్వేదాలంటారు.

ఈ వేదాలు అన్ని రకాల విజ్ఞానాలకూ ఆకారాలు. వీటిలో ఆధ్యాత్మిక తత్త్వవిషయాలు మాత్రమే కాకుండా, భౌతిక విజ్ఞాన విషయాలు గూడా ఎన్నో నిగూఢంగా నిక్షిప్తమై ఉన్నాయి. దివ్యదృష్టి గల మహర్షులు వాటిన తమ తపోమయ దృష్టితో వెలికితీసి, మరిన్ని పరిశోధనలు చేసి, సామాన్యులకు గూడా ఆ విషయాలు అందుబాటులోకి వచ్చేందుకు వీలుగా వివిధ వైజ్ఞానిక శాస్త్ర గ్రంథాలను రచించారు.

వాటిలో ముఖ్యమైనవాటిని ఆయా వేదాలకు ఉపవేదాలుగా చేర్చుకున్నారు.

ఉదాహరణకు ఆయుర్వేదం ఋగ్వేదానికి ఉపవేదం
ధనుర్వేదం యజుర్వేదానికి ఉపవేదం
గంధర్వవేదం సామవేదానికి ఉపవేదం
అర్థశాస్త్రం అథర్వవేదానికి ఉపవేదం

(గమనిక – కొన్ని చోట్ల ఆయుర్వేదం అథర్వవేదానికి ఉపవేదమని వుంది)

ఇది గాక, గణిత శాస్త్రము, ఖగోళ శాస్త్రము, నక్షత్ర శాస్త్రము, కృషి శాస్త్రము, రసాయన శాస్త్రము, వృక్ష శాస్త్రము, కిరణ శాస్త్రము, లోహ శాస్త్రము, యంత్ర శాస్త్రము, పశుశాస్త్రము, వాస్తు శాస్త్రము లేక (ఇంజనీరింగ్) వంటి అనేక విజ్ఞాన శాస్త్ర శాఖలపై మన మహర్షులు గ్రంథాలను రచించారు.

ఈ నాడు మనం ఆధునికమని భావిస్తున్న విజ్ఞాన విశేషాలు అనేకం ఈ గ్రంథాలలో వున్నాయి. వాటిని రేఖ మాత్రంగా పరిచేయం చేయటమే యీ వ్యాస పరంపరకు ప్రయోజనం.

# మీ అనుభవాల ద్వారా గురుకీర్తిని చాటండి

**-శ్రీదత్త విజయానంద తీర్థ స్వామీజీ**

మన జన్మలు తరించే భాగ్యం మనకు లభించింది. పిల్లల నుంచి పెద్దల దాకా, ఆబాలగోపాలము తరించే మంచి తరుణం ఆసన్నమైనది. ఈ అవకాశాన్ని మనం వినియోగించుకోవాలి. ఇంత కంటే గురుసేవ మరొకటి లేదు.

ఆ నాడు **లలితాదేవి ముందు హాహాహూహూ దేవతలు** అమ్మను కీర్తించారు. **లవకుశలు శ్రీరాముడి** ఎదుటనే ప్రజలందరూ వింటుండగానే రామకథను గానం చేశారు.

**నారదమహాముని శ్రీకృష్ణుని** ఎదురుగానే ఆయన చరిత్రను కీర్తించాడు.

మళ్లీ ఈనాడు ఇంతటి అవకాశం మనకు లభించింది. మన గురుదేవులను కీర్తించే భాగ్యం మనకు దక్కింది. గురుదేవులు గత నలభై సంవత్సరాలుగా మన నాలుగు తరాలను కాపాడారు. కాపాడుతూనే ఉన్నారు. ప్రతి భక్తుడి వెనుక కొద్దిగానో, గొప్పగానో గురుదేవుల అండ దండలు ఉన్నాయి. వాటిని మనం మరిచిపోకూడదు. మరిచిపోతే గురువును మరిచినట్లు అవుతుంది.

కనుక మన శ్వాసలోనూ, ఊపిరిలోనూ, గుండెల్లోనూ ఆపాదమస్తకమూ ఇమిడిపోయిన గురుదేవులను కీర్తించుదాము. అడుగడుగునా, మన వెంటే ఉండి గురుదేవులు మనలను రక్షించిన అనుభవాలను పదిమందికీ చెప్పుదాము.

ఇదే నిజమైన భక్తుడు గురువుకు చేసే సేవ! ఇదే నిజమైన గురుసేవ!! ఆంజనేయుడి లాగా రోమ రోమంలోనూ గురు నామాన్ని నింపుకొని, గురు కీర్తిని నలుదెసలకూ చాటుదాము. గురునామం యొక్క గొప్పదనాన్ని పదిమందికీ తెలుపుదాము. **ఇదే బాలస్వామీజీ సంకల్పము.**

నాలుగు తరాల నుంచి ఎంతోమంది భక్తులు, ఎన్నో విధాలుగా గురుదేవుల నుండి తరించి ఉన్నారు. వారి అనుభవాలు మరుగున పడి ఉన్నాయి. అలా అనుభవాలు దాచి ఉంచుకోవటం నిజమైన శిష్యుడు చేయవలసిన పని కాదు. తన శక్తికొద్దీ గురుకీర్తిని చాటటమే సచ్ఛిష్యుడి కర్తవ్యం! సేవ!!

కనుక పిల్లల నుంచి పెద్దల వరకూ గురుదేవులు రక్షించిన లీలలు, అనుభవాలు కోకొల్లలుగా ఉంటాయి. వాటిని పదిమందికీ తెలిసేలా చెయ్యండి. జన్మ ధన్యం చేసుకోండి.

కాబట్టి **గురుభక్తులందరూ తమ జీవితాలలో గురుదేవులు ఎవరెవరిని ఏవిధంగా రక్షించారో, ఎలా ప్రాణభిక్ష పెట్టారో, ఉద్యోగాలు వచ్చేలా చేశారో, వివాహాలు అయ్యేలా చేశారో, అప్పుల బాధ నుంచి ఎలా గట్టెక్కించారో, కుటుంబాలను ఎలా నిలబెట్టారో, మన ద్వారా సమాజానికి ఎలాంటి సేవ చేశారో వ్రాసి పంపండి. మీలో కలిగిన పరివర్తనను, ఆధ్యాత్మిక ఉన్నతిని వ్రాసి పంపండి. మీ చెడు అలవాట్లను శ్రీస్వామీజీవారు ఎలా మాన్పించారో, ఆ గురుప్రణాళికా విధానాన్ని, మీకు కలిగిన అనుభవాన్ని వ్రాసి పంపండి. మీ పేరు, ఊరు, ఫోన్ నెంబర్, అడ్రస్, ఈమెయిల్ (ఉంటే) వ్రాయటం మరవకండి. అన్ని అనుభవాలనూ ఒక పుస్తకంగా ముద్రించాలని సంకల్పించటం జరిగింది.**

ఆ అనుభవాలన్నీ ఒక మాలలో ఉంటే బాగుంటుంది. అది ముందు తరాలకు కూడా ఉపయోగపడుతుంది. ఆ సదుద్దేశ్యముతోనే ఈ సత్కార్య యజ్ఞము ప్రారంభమైనది. **మీరు వ్రాసే అనుభవాలను ఈ క్రింది అడ్రస్సుకు పంపండి.**

**ఎమ్.ఎమ్. శ్రీరామ్, C/0 ఎస్.జి.ఎస్. ఆశ్రమం, గురుభవనం, మైసూరు-25. ఫోను-0821 2486486,**

**email-sgssriram@gmail.com**



# అనుభవములు

**భట్టమనేని సత్యనారాయణమ్మ, గన్నవరం**

పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి పాదపద్మములకు భక్తితో ప్రణమిల్లి వ్రాయునది. మొట్టమొదట శ్రీస్వామీజీ వారిని మావారు వేంకటేశ్వరరావుగారు మరియు నలుగురు కలిసి గన్నవరం తీసుకొని వచ్చారు. అప్పుడు నన్ను కూడ రమ్మన్నారు. కానీ, స్వామీజీ గారు డబ్బులు తీసుకొంటారని ఎవరి ద్వారానో వినటం వల్ల, 'నేను రాను' అని చెప్పటం జరిగినది. తరువాత మేము ఎప్పుడు ఆశ్రమానికి వెళ్ళటం జరగలేదు,

ఒకసారి భువనేశ్వర పీఠంలోని శివాలయానికి మా పెద్దమ్మాయి, నేను వెళ్ళాము. దాని వెనుకనే ఉన్న ఆశ్రమానికి వెళ్దామని మా అమ్మాయి అంటే సరే అని వెళ్ళాము. అక్కడి పూజారి– అనఘాష్టమి జరుగుచున్నది. మీరు కూడా చేయండి అని మాకు కుంకుమ ఇచ్చారు. వద్దు అని చెప్పినా ఆ పూజారి వినలేదు. సరే అని కూర్చొని పూజ చేశాము. ఆ తరువాత కొన్నాళ్ళకి మా పెద్దమ్మాయి పెళ్ళి జరిగింది. అప్పటికి స్వామీజీ మీద నాకు కొంచెం నమ్మకం కలిగింది.

2000 సంవత్సరంలో మావారు బైపాస్ ఆపరేషన్ జరిగి మేము హైదరాబాదులో ఉన్న మా పెద్ద అమ్మాయి ఇంటికి వెళ్ళాము. వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న అష్టలక్ష్మి గుడిలో ఆరోజు అనఘావ్రతం జరిగింది. పూజ అయ్యాక పెళ్ళి చేసుకోవటానికి విముఖత చూపిస్తున్న మా చిన్నమ్మాయి పెళ్ళి జరగాలని స్వామీజీ పాదపద్మాల దగ్గర దణ్ణం పెట్టుకున్నాను. అక్కడి నుంచి గన్నవరం వచ్చి నమ్మకం లేకపోయినప్పటికీ అందరి దేవుళ్ళకీ దణ్ణం పెట్టినట్లు

అనఘావ్రతం చార్టు మీద ఉన్న స్వామీజీకి దణ్ణం పెట్టేదాన్ని. మూడు సంవత్సరముల తరువాత నాకు కలలో స్వామీజీ కనపడి, ఏమి కావాలి అని అడిగారు. మా అమ్మాయి పెళ్ళి చేసుకోనని అంటున్నది అని చెప్పాను. కన్నతల్లిలా కాపాడుతాను అన్నారు స్వామీజీ.

తరువాత రెండు నెలలకు సంబంధం రావటం, అమ్మాయి పెళ్ళి చేసుకోవటం జరిగింది. ఆ తరువాత నేను, మావారు మొట్టమొదటిసారిగా మైసూరు వెళ్ళటం జరిగింది. అక్కడ శ్రీస్వామీజీ– నన్ను డబ్బు స్వామీజీ అని అంటారు. ఇక్కడ కరెంటు ఖర్చు లక్ష అవుతుంది. అందుకే డబ్బులు నేను తీసుకునేది– అని నా మాట నాకే చెప్పారు. కానీ, తరువాత స్వామీజీ నాకు కుంకుమ, చీరె పెట్టి పంపించారు.

నేను సాధ్యమైనంత వరకు ఆశ్రమ పూజలకు వెళ్తాను. ఇంట్లో ఏ పూజలూ చేయలేదు, దణ్ణం పెట్టటం తప్ప. నేను ఇంతవరకూ స్వామీజీతో నోరు విప్పి మాట్లాడలేదు. అయినా స్వామీజీ అన్ని రూపాలలో నాకు దర్శనమిచ్చి, నా ప్రార్థనలు ఆలకించి నన్ను అనుగ్రహిస్తున్నారు. భూమి మీద నడిచే భగవంతుడు, దత్తదేవుడు స్వామీజీ. ఆయన చల్లని నవ్వు చూసిన జన్మ ధన్యం. ఏ జన్మ ఎత్తినా స్వామీజీ వారి భక్తులుగా ఉండాలని కోరుకుంటూ, స్వామీజీ పాదపద్మములకు వేలవేల నమస్కారములు చేస్తూ–

శివాయ గురవే నమః.


శ్రీమతి కల్పన & శ్రీ P. రవీంద్ర గార్లు తమ నూతన ఫ్లాట్
'గురువిలయం' లో గృహప్రవేశం
26.05.2010 బుధవారం బెంగళూరు లో జరుపుకున్నారు.
వీరిపై శ్రీ గురుదేవుల కృపాశీస్సులు వర్షించుగాక!

29.05.2010 నాటికి తమ వివాహమై 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా
శ్రీస్వామీజీవారి ఆశీస్సులు అర్థిస్తూ...
శ్రీమతి వాణి మరియు శ్రీ అంబటి లక్ష్మణప్రసాద్ - నాగాయలంక

## శ్రీస్వామీజీవారి పర్యటనా పట్టిక

| | | |
|---|---|---|
| 18- 27 జూలై | - | గెసకే (జర్మనీ) లో గురుపూర్ణిమ మహోత్సవము |
| 19- 22 జూలై | - | GNBY సమావేశములు |
| 24 జూలై | - | గెసకెలో శ్రీస్వామీజీ వారి ధ్యానసంగీత కచేరి |
| 25 జూలై | - | గెసకెలో గురుపూర్ణిమ |
| 27 జూలై | - | మ్యూనిక్‌లో శ్రీస్వామీజీ వారి ధ్యానసంగీత కచేరి |

శ్రీస్వామీజీవారి కార్యక్రమములలో అనుకోకుండా మార్పులు జరుగవచ్చు. వివరాలకు ఆశ్రమ కార్యాలయమును సంప్రదించ మనవి. మైసూరు : 0821-2486486

## ఫొటోల వివరాలు

2) 'ఓం ఐం హ్రీం శ్రీం శివరామ అనఘా దత్తాయ నమః' రక్షామంత్ర హోమ మహా పూర్ణాహుతి దృశ్యము.

3) ఎస్.జి.ఎస్ వేదపాఠశాల రజతోత్సవ సందర్భమున సన్మానింపబడిన వేదపాఠశాల అధ్యాపకబృందము (గతంలో పనిచేసినవారు, ప్రస్తుతం పనిచేస్తున్నవారు)తో శ్రీస్వామీజీ, శ్రీబాలస్వామీజీ

4) ఆంధ్రప్రదేశ్ యిటీవల సంభవించిన లైలా తుఫాన్ బాధితుల సహాయార్థమై రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి 20 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఎమ్.వి రమణరావు గారి ద్వారా అందజేస్తున్న శ్రీస్వామీజీ.

5) తమ దివ్యనాదవాణిని వివరించే 'రాగరాగిణీ నాదయోగము'ను విడుదల చేసిన శ్రీస్వామీజీ

6) శ్రీదత్త వేంకటేశ్వరక్షేత్ర 11వ బ్రహ్మోత్సవ ముగింపు దినమున శ్రీస్వామివారి మహాభిషేకమునకై పవిత్ర కలశములను తీసికొని వెళ్తున్న శ్రీస్వామీజీ, శ్రీబాలస్వామి గారు, దీక్షాబద్ధులైన పండిత బృందము

7) సద్గురుదేవుల 68వ జన్మదినోత్సవ సందర్భముగా దత్తపీఠ పురస్కార గ్రహీతలు- శ్రీమతి మీరాదత్త (జయలక్ష్మీ పురస్కారము), ఆస్థాన విద్వాంసులు- పద్మశ్రీ డా.బి.ఎల్.దీక్షితులు, డా.పండిట్ నరసింహులు వడవట్టి, శ్రీ వి.భానుప్రకాశ్ శర్మ, శ్రీ రాణి సుబ్బయ్య దీక్షితులు గార్లతో శ్రీస్వామీజీ, శ్రీబాలస్వామీజీ,

8) "Role Of Music Therapy In Current Medical Practice"అనే అంశము పై జరిగిన Panel discussion నందు పాల్గొనిన వివిధ వైద్యశాఖా నిపుణుల బృందంతో శ్రీస్వామీజీ, శ్రీబాలస్వామీజీ

# ఎస్‌జిఎస్ దత్తసేవ

ఎస్‌జిఎస్ దత్తసేవకు స్వాగతం.

పూజ్య శ్రీ స్వామీజీ వారి మార్గదర్శనంలో అవధూత దత్తపీఠం గత నాలుగు దశాబ్దాలుగా అనేక ధార్మిక, దైవిక, సాంస్కృతిక, సమాజసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం మీకందరికీ తెలుసు. సామాజిక సేవలో భాగంగా దత్తపీఠం ఆధ్వర్యంలో హైదరాబాదులో నిరాధార వృద్ధ మహిళల కొరకు 'అమ్మవాడి' అనే సంస్థ, బెంగళూరులో మూగ చెవిటి పిల్లల శిక్షణకై వాగ్దేవి విద్యాసంస్థ, ఇంకా అనేక ఆశ్రమ శాఖలలో ఉచిత ఆస్పత్రులు, వైద్య శిబిరాలు, వృద్ధాశ్రమాలు, పౌర్ణమి అన్నదానాలు నిర్వహించబడుతున్నాయి.

**పరమపూజ్య శ్రీ స్వామీజీవారు ది.09.09.09న 09.09.09 గంటలకు** కావేరీతీర పవిత్ర క్షేత్రమున **ఎస్ జి ఎస్ దత్తసేవ** అనే పవిత్ర సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి రోజు కేవలం 5 రూపాయలు దానము చేయుట ద్వారా మీరు ఈ పథకంలో సభ్యులుగా చేరి, దత్తపీఠం నిర్వహిస్తున్న వివిధ బృహత్ సేవా కార్యక్రమాలకు మీవంతు సహాయాన్ని అందించవచ్చు. కనుక మీ బంధువులను, మిత్రులను కూడా దీనికై ప్రోత్సహించవలసినదిగా కోరుతున్నాము. ఎస్‌జిఎస్ దత్తసేవ వార్షిక సభ్యులకు సంవత్సరానికి ఒకసారి దత్తజయంతి అనంతరం స్వామీజీవారి అనుగ్రహ ప్రసాదం పంపటం జరుగుతుంది. మీరు కోరుకున్నట్లయితే శ్రీ స్వామీజీవారు అప్పుడప్పుడు పంపే ఇమెయిల్ మెసేజ్‌లను కూడా పొందవచ్చు.

రోజుకు రూ. 5 చొప్పున నెలసరి మొత్తం రూ.150 గాని, 3నెలలకు రూ.450 గాని, 6 నెలలకు రూ. 900 గాని, సంవత్సరానికి రూ. 1800 గాని మీరు ఒకేసారి నగదు, డి.డి లేదా చెక్కు రూపంలో చెల్లించవచ్చు. వెబ్‌సైట్ ద్వారాను, నేరుగా బ్యాంకు ఖాతాలో జమచేయుట ద్వారాను, డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల ద్వారా కూడా చెల్లించే సదుపాయం వుంది.

మీ వివరాలను ప్రక్కపేజీలోని దరఖాస్తు ఫారంలో నింపి, డి.డిలు, చెక్కులు **"అవధూత దత్త పీఠం ట్రస్ట్ (ఎస్‌జిఎస్ దత్తసేవ)"** పేరు మీద మైసూరులో చెల్లించే విధంగా తీసుకుని,–ఎస్‌జిఎస్ దత్తసేవ కార్యాలయం, శ్రీగణపతి సచ్చిదానంద ఆశ్రమం, దత్తనగర్, మైసూరు అనే చిరునామాకు పంపాలి. ఇతర వివరాలకు sgsdattaseva.org ను చూడండి.

# ఎస్‌జిఎస్
# దత్తసేవ

దాత ఫొటో

1. దాత పూర్తి పేరు : ______________________________

______________________________

2. చిరునామా : ______________________________

______________________________

______________________________

______________________________

3. ఫోన్ నంబరు : ______________________________

4. ఇ మెయిల్ : ______________________________

5. పుట్టిన తేదీ : | D | D | M | M | Y | Y | Y | Y |

6. గోత్రం : ______________________________

7. నక్షత్రం : ______________________________

8. విరాళానికి అనువైన వాయిదా పద్ధతి : నెలవారి Rs.150 3 నెలలకు Rs.450 6 నెలలకు Rs.900 సంవత్సరానికి Rs.1800

అవధూత దత్తపీఠము నిర్వహిస్తున్న దత్తసేవ పథకంలో సభ్యత్వమును స్వచ్ఛందంగా కోరుతున్నాను. ఈ సభ్యత్వము ద్వారా శ్రీసద్గురువుల అనుగ్రహం లభించాలని ప్రార్థిస్తున్నాను.

తేదీ ______________ సంతకం ______________


5


6


7


8

BHAKTI MALA MONTHLY Regd News Paper - No 29690/76 June 2010
Registered with Dept. Of posts vide Regn. Nos.
KANNADA : KA/SK/MYS-07/2009-11 : ENGLISH : KA/SK/MYS-05/2009-11 & TELUGU : KA/SK/MYS-06/2009-11
Licenced to post without Prepayment vide Licence Nos.
KANNADA : WPP-SK-3 : ENGLISH : WPP-SK-1 & TELUGU : WPP-SK-2



Printed and Published by Dr. A.N. Swarnaprasad for
Sri Bhakti Mala Trust, Mysore at Lakshmi Narasimha Mudrana
Sri Ganapati Sachchidananda Ashram, Mysore - 570 025 (India)